# జిజ్ఞాస ప్రాజెక్ట్

SUM DEGREE COLLEGE
KONDANAGULA.
BALMOOR (M.D.L.)
NAGARKURNOOL (DIST)

Dr. K. KRISHNAGOPAL.

# చెంచుల సంస్కృతి – కళలు

## విషయ సూచిక


పేజి – నం

I చెంచుల సంస్కృతి.

1) చెంచుల పుట్టుక – చరిత్ర
చెంచుల జనాభా, చెంచులు నివసించే ప్రాంతాలు 1–18
2) చెంచుల పూజా విధానం 19–22
3) చెంచుల జీవన విధానం 23–29
1) వ్యవసాయ విధానం ( పోడు వ్యవసాయం )
4) చెంచుల ఆచార వ్యవహారాలు 30–39
1) చెంచుల కట్టుబాట్లు
2) చెంచుల వివాహ పద్ధతులు.
3) చెంచుల సాంప్రదాయాలు
4) చెంచుల విశ్వాసాలు.

II చెంచులు – కళలు 40–53
5) చెంచుల వినోదం, పరికరాలు.
6) చెంచుల ఆట్టులు
7) చెంచుల దుస్తులు
8) చెంచుల నృత్యాలు
9) చెంచుల పాటలు.

# అధ్యాయం-1
# చెంచుల పుట్టుక - చరిత్ర

## 1.1. గిరిజనుల పరిచయం

ఈ గిరిజనులనే ఆదివాసీలు అంటారు. ప్రపంచములో మొదట ఉద్భవించినవారుగా, మానవరూపానికి మొదటి వ్యక్తులుగా వీరిని అభివర్ణిస్తారు. వీరు గిరులలో జీవించడం మూలాన గిరిజనులు అనే పేరు సార్థకం అయ్యింది. గిరులు అనగా కొండలు. కొండల ప్రాంతాలలో నివసిస్తున్నారు కనుక వీరిని కొండజనులు అని లేదా గిరిజనులు అనే నామకరణం ప్రాచుర్యంలోకి వచ్చింది.

'ఆదివాసులు' అనగానే పట్టణ ప్రాంత, గ్రామీణ ప్రాంత ప్రజలందరిలో అజ్ఞానులు, ఆదిమ మానవులు, అనాగరికులు అనే భావనలు మొదలవుతాయి. మన ఆధ్యాత్మిక, లౌకిక, జ్ఞాన గ్రంథరాజాలన్నీ వారిని 'వనవాసీలు'గా (అడవి మనుషులుగా) గిరిజనులుగా (కొండజనంగా) చిత్రించాయి. వారు మైదాన ప్రాంతవాసుల నాగరికతా ప్రమాణాలను అలవాటు చేసుకోలేకపోయారనే భావనను కలిగించాయి.

ఆదివాసీలు పుట్టెడు మానవ కష్టాలతో పాటు, పౌర సమాజంలో భాగస్థులుకాకపోవడంవల్ల కలిగే అదనపు సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారు. అనుకోని ప్రకృతిపర సమస్యతోపాటు, సామాజిక సహకారం లేకపోవడంవల్ల కలిగే అనేక ఇబ్బందులూ, ఇతర కూలాల క్రూరత్వం మొదలైన వాటిని కూడా వారు ఎదుర్కోవల్సివస్తోంది.

ఆదివాసీ సంస్కృతిని జాగ్రత్తగా గమనిస్తే మానవ సృజనాత్మకత తాలూకు తొలినాళ్ళ చిహ్నాలనూ, జాడలనూ అది ఇప్పటికీ తనలో పదిలపరచుకుని వున్నట్లు స్పష్టమవుతుంది. ఆదివాసీలు ఆదిమ మానవ జ్ఞానపద్ధతులనే అనుసరిస్తారు. మన జ్ఞాన వ్యవస్థలకు అదే ప్రాతిపదికతను సమకూర్చింది. ఆదివాసీ సమాజాలకు అనేక స్వీయ నిర్మాణ పద్ధతులున్నాయి. ఆదివాసీలకూ ప్రకృతికీ మధ్య పరస్పర పునరుజ్జీవ సంబంధం వుంది.

ఆదివాసి గిరిజనుల సామాజిక, ఆర్థిక స్థితిగతులనూ, సాంస్కృతిక పద్ధతులనూ కూలంకషంగా పరిశీలిస్తే – మిగతా సమాజానికి "జీవనసారాన్ని" బోధించింది వారేనన్న సంగతి అర్థమవుతుంది. కాబట్టి గిరిజనులను మనం 'ఆదిగురువులు'గా పరిగణించాలి. మన సంస్కృతికీ, నాగరికతకీ పునాదులు

వేసింది గిరిజన ఆదివాసీలే. బతికేందుకు మనం ఏం తినాలో, ఏం తాగాలో మొట్టమొదట చెప్పింది వాళ్ళే. మనుషులు కేవలం తిండి లేకుండా బతకలేదు అన్నమాట కూడా నిజమే కదా. నేటికీ మన పౌర సమాజం ఆదివాసీలను ఎలాంటి ప్రతిఫలాన్నీ ఇవ్వకుండానే వారి అనేక సాంస్కృతిక పద్ధతులను సొంతం చేసుకుంటోంది. ఆదివాసీ గిరిజన సమాజాల నుంచి నేర్చుకున్న విషయాలను కనీసం కృతజ్ఞతలు కూడా చెప్పడం లేదు. వారికి కృతజ్ఞతులు చెప్పడం కూడా అనాగరికం అని భావిస్తుంది పౌరసమాజం.

## 1.2. భారతదేశంలోని గిరిజనుల, జాతి, కులం, తెగ, గోత్రాల లక్షణాలు

భారతీయ సమాజములో విభిన్న కులాలు, భాషలు, మతాలు, సంస్కృతులు, ప్రాంతాలు గల ప్రజలు నివసిస్తున్నారు. ప్రజల జీవనవిధానములో ఆచారాలు, వ్యవహారాలు, కట్టుబాట్లు, నమ్మకాలు, విలువలలో భిన్నత్వం కనబడుతుంది. దీనిని బట్టి భారతీయ సమాజంలో భిన్నత్వమున్నదని చెప్పవచ్చును. మనదేశము, మన ప్రజలు, మనం అనే భావన ఏకత్వానికి నిదర్శనం. కనుక భారత సమాజాన్ని భిన్నత్వంలో ఏకత్వముగల సమాజంగా చెప్పవచ్చును. అంతేకాక ప్రాచీకకాలం నుండి పురాణాలు, వేదాలలో ఏకత్వము గోచరిస్తుందని చెప్పవచ్చును.

భారతదేశంలో, ఇతర దేశాలవలె ఆదిమ మానవ జాతులు నివసించిన ఆనవాళ్ళు ఉన్నాయి. భారతదేశ సంస్కృతిలో నాగరిక జాతులేకాక వివిధ ఆదిమ తెగలవారూ ఉన్నారు. ఆదిమ తెగలు నేటికీ తమ ప్రాచీన ఆచారాలను, సంప్రదాయాలను, జీవనవిధానాలనూ నాగరిక సమాజంలో భాగంగా ఆచరిస్తూ జీవిస్తున్నాయి.

**జాతి :**

ప్రారంభదశ నుండి ఒకే దైహికమైన లక్షణాలను కలిగి ఒక విలక్షణమైన జీవన విధానం కలిగిన జనసముదాయాన్ని "జాతి"గా పేర్కొనవచ్చును. శాస్త్రరీత్యా చూసినట్లయితే "జాతి" అనే పదాన్ని శారీరక లక్షణం కలిగిన ఒకే మానవ సముదాయాన్ని సంబోధించడానికి ఉపయోగించవలసి ఉన్నది. భారత సమాజంలో ప్రాచీనకాలం నుండి అనేక జాతులు రావడం వలన జాతివైవిధ్యం కన్పించుచున్నది. ఉదాహరణకు ఆర్యులు, పారశీకులు, యవనులు, హూణులు, అరబ్బులు, తురుష్కులు, మొదలగు జాతులవారు భారతీయ సంస్కృతిలో కలిసి ఉన్నారు. అందువల్ల**డాక్టరు. వి.ఏ.స్మిత్** భారతీయ సమాజము

---

1) ఉచిత ఉపాధ్యాయులు ఆదివాసీలు పుట. 5.

**"వివిధ జాతులు ప్రదర్శనశాల"** అని వర్ణించెను. వివిధ మానవ సమూహాలను సామాజికశాస్త్రవేత్తలు **కాకసాయిడ్, మాంగోలాయిడ్, నీగ్రోయిడ్** అనే మూడు జాతులుగా విభజించెను. ప్రతి ఒక మానవ సముదాయం ఒక ప్రత్యేకమైన భాషను, జీవన విధానాన్ని కలిగి ఉంటుంది. ఉదాహరణకు : మరాఠీ జాతి, తెలుగుజాతి, తమిళజాతి, కన్నడజాతి.

మరాఠీ భాషను మాట్లాడే వారిని మరాఠిజాతి అని, తెలుగుభాషను మాట్లాడేవారిని తెలుగుజాతి అని, తమిళభాషను మాట్లాడేవారిని తమిళజాతి అని, కన్నడ భాషను మాట్లాడేవారిని కన్నడ జాతి అని అంటారు. వీరు మాట్లాడేభాషను బట్టి వీరి జాతి జనసమూహాన్ని తెలియజేస్తుంది. వీరి ఆచారవ్యవహారాలలో భిన్నత్వం కూడా కనిపిస్తుంది.[1]

## జాతి నిర్వచనం :

జాతి అనే పదాన్ని అనేకమంది శాస్త్రవేత్తలు అనేక రకాలుగా నిర్వచించారు.

1) **రైమండ్ ఫర్త్** అభిప్రాయం ప్రకారం "వారసత్వము ఆధారంగా వచ్చే కొన్ని ప్రత్యేక శారీరక లక్షణాలను కలిగియున్న మానవ సమూహాలను" "జాతి" అని చెప్పవచ్చును.

2) **ఎ.డబ్ల్యూ.గ్రీన్** అభిప్రాయం ప్రకారం "జాతి" అనే పదము "కొద్దిపాటి తేడాలతో అనేకమైన ప్రత్యేక జైనిక లక్షణాల ఆధారంగా ఏర్పడిన అతిపెద్దదైన మానవ సమూహం" అని చెప్పవచ్చును.

3) **ఎమ్.ఎన్.శ్రీనివాస్** అభిప్రాయంలో "జైనిక లేదా భాషా లేదా మత ప్రాతిపదికగా ప్రజాసమూహాన్ని తెలియజేయునది" "జాతి" అని చెప్పవచ్చును.

మానవశాస్త్ర పితామహుడైన బ్లూమెన్ బాచ్ శరీర రంగును ఆధారంగా చేసుకొని మానవులను ఐదుజాతులుగా విభజించారు.

1) శ్వేతజాతి
2) గోధుమరంగు జాతి
3) ఎరుపు జాతి
4) పసుపురంగు జాతి
5) నలుపురంగు జాతి

---

1) నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం-జీవనచిత్రణ : ఉస్మానియా విశ్వవిద్యాలయం, డా॥సూర్యా ధనంజయ్, పుట. 5.

సమాజశాస్త్ర అధ్యయంలో కేవలం శరీరరంగు మాత్రమే జాతి వర్గీకరణకు ఉపకరించదు. మనిషి ఎత్తు, ఛాతి వెడల్పు, శిరస్సు ఆకారం, ముఖం, ముక్కు ఆకారం, శరీరరంగు, వెంట్రుకల ఆకారం, కన్నుల అమరిక మొదలైన భౌతిక లక్షణాల ఆధారంగా జాతులను విభజించారు. [1]

## ఆదిమ కులం, తెగ :

కులం, తెగ అనునవి పర్యాయపదాలుగా కనిపించినప్పటికీ రెండూ వేర్వేరు అర్థాలను కలిగి ఉన్నాయి. కులం అనగా ఒక విలక్షణమైన వృత్తిని కలిగిన అంతర్వివాహ సముదాయంగానూ, తెగ అనగా ఒక విలక్షణమైన జీవనసరళిని కలిగిన గిరిజన సముదాయంగానూ అర్థాన్నిస్తున్నాయి. కులం సాంస్కృతిక పరిణతికీ, నాగరికతనూ సంబంధించిన గ్రామీణ లేదా పట్టణ సమూహాలలోని వర్గీకరణను సూచిస్తుంది. తెగ సాంస్కృతిక పరిణతికి దూరంగా గల అటవిక లేదా గిరిజన సమూహాలను సూచిస్తుంది.

"ఒక సామాజిక సమూహం నిర్ణీత ప్రాంతానికి నిర్ణీతమై ఉండి, అంతర్వివాహ సమూహంగా ఉండి, కొన్ని ప్రత్యేక ప్రకార్యాలు కలిగి ఉండి, గిరిజన నాయకులతో పాలింపబడుతూ, ఒక భాషగాని, మాండలికాన్నిగాని మాట్లాడుతూ, కొన్ని ఇతర తెగలతోగాని, కులాలతోగాని సాంఘీక దూరం ఏర్పరచుకొని గిరిజన సంప్రదాయాలకు, ఆచారవ్యవహారాలకు కట్టుబడి ఉండి, ఆ సమూహంలోని వారందరూ సాదృశ్యతాభావంతో కలిసి ఉండేదే ఒక తెగ" అని మజుందార్ ఇచ్చిన నిర్వచనాన్ని బట్టి కులానికి భౌగోళిక విస్తృతి ఉంటుందనీ, తెగకు, భౌగోళిక విస్తృతి ఉండదని తెలుస్తుంది. [2]

భారత సమాజంలో నివసించుచున్న గిరిజనులను భౌగోళిక ఆధారాలతో ఈ క్రింది మూడు రకాలుగా చెప్పవచ్చును. అవి :

### 1) పశ్చిమ తూర్పు ప్రాంతములో నివసించెడి గిరిజనులు :

ఈ రకమైన తెగలు అస్సాం, త్రిపుర, మణిపూర్ ప్రాంతాలలో నివసిస్తున్నారు. వీరు మంగోళ్ జాతికి చెందినవారు. వీరి భాష ఆష్ట్రిక్ కుటుంబ భాష. ఇక్కడ నివసించుచున్న కొన్ని ముఖ్యమైన తెగలు – కుక్కి, హగ మరియు మిక్కిర్.

---

1) సామాజిక శాస్త్రము (ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ) బి.ఏ. 2వ సంవత్సరం – పేపర్-2, పుట. 1,2 (పాఠం-2) (దూరవిద్య)

2) నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం-జీవనచిత్రణ : ఉస్మానియా విశ్వవిద్యాలయం, డా॥సూర్యా ధనంజయ్, పుట. 5, 6

2) మధ్యప్రాంతములో నివసించెడి గిరిజనులు :

ఈ రకమైన ఆదిమ తెగలు వింధ్యాచల్‌ప్రదేశ్, సత్‌పురా, కేకల్ మరియు ఆరావళి పర్వత ప్రాంతాలలో నివసించుచున్నారు. సంతాల్ తెగ జనాభా ఎక్కువగా ఉంటుంది. దాదాపుగా 21 లక్షలు ఈ ప్రాంతములో నివసిస్తున్నారు. ముఖ్యమైన తెగలలో మధ్యప్రదేశ్‌లోని 'గోండ్ తెగ' రాజస్థాన్‌లోని బిల్‌తెగ చోటానాగపూర్‌లోని సంతాల్ తెగవారు, ఒరిస్సాకు చెందిన 'ఖోండ్' మరియు 'భారియా' తెగవారు, గంజామ్ ప్రాంతములో నివసించెడి 'సవారా' మరియు 'ముండా' తెగలవారు భారత సమాజములోని అధికశాతం గిరిజనులు ఈ ప్రాంతములో నివసిస్తున్నారు. వీరు చాలా దట్టమైన అడవులలో, పర్వతశ్రేణులలో నివసిస్తూ సభ్యత, నాగరిక ప్రపంచముతో సంబంధాలు లేకుండా ఈనాటికి ప్రాచీన దశ జీవిత విధానమును కలిగియున్నారు.

3) దక్షిణ భూభాగ ప్రాంతం :

ఈ రకమైన ఆదిమ తెగలు దక్షిణ భారతదేశములో నివసించుచున్నటువంటివి, భారత సమాజములోని అతి ప్రాచీనమైన ఆదిమ తెగ 'కాదిర్' అను తెగ కేరళ ప్రాంతములో నివసించుచున్నది. ఇతర ముఖ్యమైన ఆదిమ తెగలు నీలగిరిలోని 'తోడా' ఆంధ్ర, తెలంగాణలోని చెంచులు, కోయలు, గోండులు, ఎరుకలు, లంబాడీలు, యానాది, మొదలైన ముఖ్యతెగలు కర్నాటకలోని 'కూర్గ్' మొదలగు తెగలు దక్షిణ భూభాగంలో ఉన్నాయి.

## ఆదిమ తెగ – నిర్వచనం :

1) **డా॥ రివర్** అభిప్రాయం ప్రకారం ఆదిమ తెగ అనగా సాధారణమైనటువంటి ఒక సామాజిక సమూహం. ఈ సమూహంలోని సభ్యులందరు ఒకే భాషను కలిగి యుండి ఒకే రకమైన పనులను చేస్తూ కలిసిమెలసి జీవిస్తూ ఉంటారు.

2) **లూయిస్ గిలిన్ మరియు ఫిలిప్ గిలిన్** అభిప్రాయం ప్రకారం ఆదిమ తెగ అనగా ఒక భౌగోళిక ప్రాంతములో ఒకే భాష సంస్కృతిని కలిగియుండి కలిసిమెలసి జీవించెడి స్థానిక సముదాయములతో కూడిన ఒక సమూహము.[1]

---

1) సామాజిక శాస్త్రము (ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ) బి.ఏ. 2వ సంవత్సరం – పేపర్-2, పుట. 1,2 (పాఠం-12) (దూరవిద్య)

3) **డా॥ డి.ఎన్. మజుందార్** అభిప్రాయములో ఒకే నామధేయమును కలిగి యుండి, ఖచ్చితమైన భౌగోళిక ప్రాంతమును ఆక్రమించుకొని ఒకే భాషను కలిగియుండి వివాహము, వృత్తి మొదలగువాటి పరముగా ఒకే విధమైన నిషేధాలను పాటిస్తూ ఒకరికి ఒకరు సహకారమును అందించుకుంటూ ఐక్యతతో జీవించెడి కొన్ని కుటుంబాల సమూహమును ఆదిమ తెగగా అర్ధము చేసుకొనవచ్చును. [1]

## ఆదిమ తెగ గోత్రములు లక్షణాలు :

ఆదిమ తెగ సామాజిక వ్యవస్థాపనలో గోత్రము, బంధుత్వము మరియు టోటెమ్ ప్రాముఖ్యతను కలిగి ఉన్నవి. ఆదిమతెగ కొన్ని గోత్రములుగా విభజింపబడి ఉంటుంది. ప్రతి గోత్రమునకు ఒక అధిపతి ఉంటాడు. వివిధ గోత్ర అధిపతులు ఆదిమతెగ అధిపతి ఆధ్వర్యములో పరిపాలన కొనసాగిస్తుంటారు. వివాహపరమైన నిషేధాలకు గోత్రం ఆధారం. ఆదిమ గిరిజనతెగలో మతమునకు విశిష్టమైన ప్రాధాన్యత ఉన్నది. టోటెమ్ భావన మతపరమైనది. ఆదిమ తెగ ప్రజలు కలిసిమెలసి ఐక్యమత్యముతో జీవించుటకు బంధుత్వవ్యవస్థ ఎంతగానో తోడ్పడుచున్నది. టోటెమ్ అనగా ప్రకృతిలోని అతీతమైన శక్తి తనను కాపాడుతుందని విశ్వసించే వస్తువు. ఉదా : తంగ్రి లేదా దేవుడు.

## గోత్రములు లక్షణాలు :

1) గోత్రము ఆదిమ తెగ వ్యవస్థాపనలో చాలా ముఖ్యమైన భాగం, గోత్రం అనగా రక్త సంబంధములతో నిర్మితమైన కొన్ని వంశానుక్రమముల సమూహం.

2) **మజుందార్** మరియు **మదన్** అభిప్రాయముల ప్రకారము ఒకే పితురుని నుండి జన్మించామని విశ్వసిస్తూ కలిసిమెలసి జీవించెడి కొన్ని వంశానుక్రమాన సమూహమును గోత్రం అని చెప్పవచ్చును. విశ్వసించిన పితరుడు మానవుడై ఉండవచ్చును లేదా పురాణపురుషుడై ఉండవచ్చును.

ఈ గోత్రములు రెండు రకములు : (1) మాతృస్వామిక గోత్రములు

(2) పితృస్వామిక గోత్రములు

---

1) సామాజిక శాస్త్రము (ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ) బి.ఏ. 2వ సంవత్సరం - పేపర్-2, పుట. 2 (పాఠం-12) (దూరవిద్య)

1) మాతృస్వామిక గోత్రములో తల్లియొక్క సంతానము ఆమె సోదరీలు, వారి కుటుంబసభ్యులు, సహోదరులు ఉంటారు. సహోదరుల పిల్లలు మాత్రం ఉండరు.

2) పితృస్వామిక గోత్రములో తండ్రి, అతని సంతానం, సోదరుల వారి సంతానం, సహోదరీలు ఉంటారు. సోదరీల సంతానం ఉండదు.

## గోత్రముల పేర్లు

గోత్రముల యొక్క పేర్లు వివిధ అంశముల యొక్క ఆధారముగా వివిధ రకాలుగా ఉండను. అవి:

1) సత్పురుషుల పేర్ల ఆధారముగా - ఉదాహరణకు శాండిల్య. భరత, భరద్వాజ, శివరాత్రి, గణాతి, చంద్రధార మొదలగున్నవి

2) పేర్లు ఆధారముగా - నాగసోరి, కుంజమ్ మొదలగున్నవి.

3) భౌగోళిక ఆధారముగా - మహనదియా, జన్‌పురియా మొదలగున్నవి.

4) ఇతర రకములైన పేర్లు - కమ్మర్, జగత్, మొదలగున్నవి.

ఈ విధముగా ఆదిమ గిరిజన తెగ గోత్రములు ఉన్నాయి.[1]

ఆదిమ గిరిజన కులం, తెగ, గోత్రములు హిందూ సామాజిక వ్యవస్థాపనకు భిన్నముగా నిర్మితమైయుండి ఈ నాటికి భారత సమాజములో కొనసాగుతూనే ఉన్నది. ఈనాటికి అనేక ఆదిమ తెగలు సభ్యత, నాగరిక ప్రపంచముతో సంబంధం పెట్టుకోకుండా మారుమూల అడవులలో, కొండలలో వారి సంస్కృతిని ఏ మాత్రం మార్చుకొనకుండా జీవిస్తున్నాయి.

గోత్రవ్యవస్థ, బంధుత్వం, గిరిజన సామాజిక వ్యవస్థాపనలో ముఖ్యమైన భాగములుగా ఉంటూ సామాజిక వ్యవస్థ సజావుగా సాగుటకు తోడ్పడుతున్నవి.

గోత్రవ్యవస్థ ఆదిమతెగ పరిపాలనకు సహకరిస్తున్నాయి. ఆదిమ తెగ ప్రజలలో ఐక్యభావన, ఐక్యతను పెంపొందించుటకు, బంధుత్వం వ్యవస్థ దోహదం చేయుచున్నది.

---

1) సామాజిక శాస్త్రము (ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ) బి.ఏ. 2వ సంవత్సరం - పేపర్-2. పుట.1, 2 (పాఠం-13) (దూరవిద్య)

## 1.3. ఆంధ్ర-తెలంగాణాలోని చెంచుల పుట్టుక-చరిత్ర

ఖండ ఖండాలలో దేశదేశాలలో అడవిలో ఆదిమంగా ఆదిమ మానవుని పుట్టుక ప్రారంభం అయ్యింది. ఈ ఆదిమ మానవుని పుట్టుక మూడుదశల్లో మనకు కనిపిస్తుంది.

1) పాతరాతియుగం

2) కొత్తరాతియుగం

3) ఆధునికయుగం (నవీనయుగం)

మానవుని పుట్టుక పాతరాతియుగం నుండి ప్రారంభం అయిందని చరిత్రకారులు చెబుతారు. సైన్సువారు సముద్రజీవుల నుండి పుట్టాయి అని సైనోవియార్ అనే బ్యాక్టీరియా మొదట ఉద్భవించిన జీవి అని ఈ జీవి కాలక్రమేణ పరిసరాలు వాతావరణ ప్రాముఖ్యతవల్ల జీవి పరిణతిచెంది చిన్నజీవుల నుండి మెల్లగా, చేపలు, ఉభయచరాలు, సరిసృపాలు, పక్షులు, క్షీరదాలు ఈ వరుసక్రమంలో ఉద్భవించాయని జీవశాస్త్రవేత్తలు చెబుతారు. కాని చరిత్రకారులు, భూమిపుట్టుకతోనే మానవుడు ఉద్భవించాడని మానవుడు వివిధ రూపాల నుండి పరిణామం చెంది అనగా గొరిల్లా, చింపాంజీ, కోతుల నుండి ఉద్భవించి చివరకు మానవునిగా అవతరించి భూమిపై ఉన్న అడవిలో సంచరిస్తూ తన జీవన పోషణ కొరకు వేటనే వృత్తిగా భావించి వేటాడటం మొదలుపెట్టాడు. మేధాశక్తి, ఆలోచనా జ్ఞానం పెరిగి జంతువులను చంపడం, ఆ యొక్క జంతువుల పచ్చిమాంసం తినడం వేటాడటానికి రాతి పనిముట్లను, కత్తులుగా, బరిసెలుగా పదునుగా తయారుచేసి వేటాడేవారు. ఈ విధంగా పాతరాతియుగం నుండి కొత్తరాతియుగానికి ఆదిమ మానవుడు వలస వచ్చాడు.

కొత్తరాతియుగంలో ఒక రాతిని ఇంకొక రాతిని గట్టిగా ఒకదానికొకటి రాపిడి చేసి అగ్నిని పుట్టించి, మాంసాన్ని వండుకొని తినడం ప్రారంభించి, ఆధునికయుగంలోకి అడుగుపెట్టి ఆలోచనా జ్ఞానంతో ఆధునాతన ఆయుధాలను తయారుచేసి వేటాడి జీవనం కొనసాగించాడు. వేటాడినటువంటి వాటిని (జంతువులను) శుద్ధిచేసి ముక్కలుగా నరికి వండుకోవాలి అనే జ్ఞానం లభించింది. ఆ విధంగా పరికరాలు అనగా – వస్తువులు కావాలి, నివాసం అనేది ఉండాలి అని ఆలోచనతో నీటివసతి ఎక్కడ ఉందో పరిశీలించి ఆ ప్రాంతానికి వెళ్ళి గుహలలో నివాసం ఏర్పరచుకొని వండుకొని (వంటచేసుకొని) తిని జీవించడం. కాలానుగుణంగా వర్షానికి, వేడిమికి, చలిని తట్టుకోవడానికి రక్షణ కొరకు తనను

తాను రక్షించుకొనుటకు స్థిరనివాసాలు, గుడిసెలరూపంలో, త్రిభుజాకారంలో ($\Delta$) ఏర్పరచుకొన్నారు. లేదా శంకు ఆకారంలో ఏర్పాటుచేసుకున్నారు. ఈ విధంగా కాలానుగుణంగా మార్పు అనేది మానవుడిలో ఏర్పడింది. ఆలోచనా జ్ఞానముతో వివిధ మతాలను, కులాలను ఏర్పరచుకున్నారు. వృత్తిరీత్యా కులాలు ఏర్పడినాయి. ఈ సమాజం అనేది ఏర్పడి సమాజంలోని వివిధ రకాల మనుషులు, గ్రామాలుగా ఏర్పరచుకొని గ్రామాలలో నివసిస్తూ జీవనం కొనసాగించారు. కొందరు అడవిలోనే అనాగరికంగా జీవిస్తూ ఊరికి, గ్రామాలకు దూరంగా ఉండే అడవితల్లి ఒడిలో జీవిస్తూ, అక్కడే గుడిసెలు ఏర్పాటు చేసుకొని సమతల ప్రదేశంలో, నీటివసతి ఉన్న ప్రాంతం ఎన్నుకొని అక్కడే స్థిరనివాసం ఏర్పాటుచేసుకొని నివసిస్తూ అక్షరజ్ఞానం లేక ఆలోచనాజ్ఞానం లేక వెనకబాటుతనంతో అడవిలో జీవిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇలా అడవిలో జీవిస్తున్న అడవితల్లి ఒడిలో నిద్రిస్తున్న గిరిపుత్రులే గిరిజనులు. ఈ గిరిజనులలో కొన్ని తెగలు లేదా (కులాలు) ఉన్నాయి.

గిరి ప్రాంతంలో జీవించినందువలన వీరిని గిరిపుత్రులు అంటారు. ఈ గిరి పుత్రులలో కొన్ని తెగలవారు ఉన్నారు. ఉదా : కోయలు, గోండులు, యానాదిలు, కొండరెడ్లు, లంబాడీలు (సుగాలీలు), గొత్తికొయ్యలు, ఎరుకలి, కొండదొర, కొండకాపు, కోలాం, సవరలు, వాల్మీకి,**చెంచులు** మొదలైనవారు.

ఆంధ్రప్రదేశ్‌లోను తెలంగాణాలోను నివసిస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో కూడా నివసిస్తున్నారు. ఈ విధంగా ఆదిమ తెగల నుండి చెంచులు కూడా ఆదిమ మానవునికాలంలో ఆవిర్భవించారు. ఆదిమ తెగల నుండి ఉద్భవించినందుకు ఈ చెంచులను **ఆదిమ చెంచులు** అని **చెంచువార్** అని అంటారు. లేదా చెంచుల గుంపులు అంటారు. వీరు అడవిలో ఏ ప్రాంతంలో ఒకటి నుండి పదిహేను గుడిసెలు లేదా ఇరవై గుడిసెల వరకు అందరు ఒకే దగ్గర వేసుకొంటారు. అందుకని వీరిని చెంచులగుంపు అంటారు. ఈ ఆదిమ జాతి చెంచులు నిరాడంబరులు, సత్యశీలురు, నిజాయితీపరులు, ఆనందంగా తమ జీవనాన్ని గడుపుతున్నారు.

## 1.4. నిరోధక చట్టాలు

1989-(నెం.33 ఆఫ్ 1989). సెప్టెంబర్ 11, 1989న రాష్ట్రపతి ఆమోదం పొంది గెజెట్‌ఆఫ్ ఇండియా, ఎక్స్‌ట్రా, పార్ట్-2, సెక్షన్-1, సీరియల్ నెం.38లో సెప్టెంబర్ 12, 1989న ప్రచురించబడినది. షెడ్యూల్డు తెగలకు చెందిన ప్రజలపై అత్యాచారాల నిరోధానికి, అత్యాచారాలు

జరిగినపుడు అటువంటి నేరాలను విచారించేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటుచేసేందుకు, అత్యాచారాల బాధితులకు సహాయ, పునరావాసాలు ఏర్పాటుచేసేందుకు ఈ చట్టం ఉద్దేశించబడినది.

## పేరు, పరిధి, అమలు :

1) ఈ చట్టం, షెడ్యూల్డు తెగల అత్యాచారాల నిరోధక చట్టం, 1989గా పిలువబడుతుంది.

2) జమ్మూకాశ్మీరు రాష్ట్రం మినహా భారతదేశమంతటికి ఈ చట్టం వర్తిస్తుంది.

3) కేంద్ర ప్రభుత్వం అధికార గెజిట్‌లో నోటిఫికేషన్ ప్రచురించిన నాటి ఈ చట్టం అమలులోకి వస్తుంది.

## నిర్వచనాలు :

1) భిన్నమయిన సందర్భంలో తప్ప ఈ చట్టంలో ; [1]

(ఎ) "అత్యాచారం" అనగా సెక్షన్ 3 కింద శిక్షార్హమైన నేరం

(బి) "కోడ్" అనగా క్రిమినల్ ప్రొసిజర్ కోడ్, 1973 (2లో 1974)

(సి) "షెడ్యూల్డు తెగలు" అనగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 366లో క్లాజ్ (24), క్లాజ్ (25)లు నిర్ధేశించిన విధంగా అర్థం చేసుకోవాలి.

(డి) "ప్రత్యేక కోర్టు" అనగా సెక్షన్ 14 నిర్దేశించిన విధంగా ప్రత్యేక న్యాయస్థానముగా నిర్ధేశించబడిన సెషన్సు కోర్టు.

(ఇ) "ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్" అనగా ప్రస్తావించబడిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్

(ఎఫ్) ఈ చట్టంలో ఉపయోగించిన పదాలు, భావనలకు ఈ చట్టంలో నిర్వచనం లేనట్లయితే క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ లేదా ఇండియన్ పీనల్ కోడ్ (45 లో 1860) లో వివరణ ఉన్నట్లయితే ఆ వివరణ ఈ చట్టానికి వర్తిస్తుంది.

2) ఏదేని ఇతర ప్రాంతపు చట్టాలు అమలులో వున్న సమయంలో ఈ చట్టంలోని ఏ సందర్భాన్నైనా ఆ చట్టాలతో కలిపి పరిగణనలోకి తీసుకోవలెను.

3) **నేరాలకు శిక్ష :**

1) షెడ్యూల్డు తెగలకు చెందని వ్యక్తి ఎవరైనా;

---

1. ఆంధ్రప్రదేశ్ దళితులు – పుస్తకం – కలేకూరి ప్రసాద్ – పుట:75.

2) షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తిని ఎవరైనా దౌర్జన్యంగా అసహ్యకరమైన వస్తువు లేదా పానీయము బలవంతంగా సేవించేట్లు చేసినా, గాయపరిచే లేక అవమానపరచే లేదా బాధించే విధంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తి నివసించే ప్రదేశంలో కానీ, పరిసర ప్రాంతంలో కానీ చెత్త, మృతకళేబరాలు, ఇతర అశుద్ధ పదార్థములను పడవేసినా;

3) షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తి బట్టలను బలవంతంగా ఊడదీసి ఆ వ్యక్తిని నగ్నంగా ఊరేగించినా లేక వారి ముఖాలకు, శరీరానికి రంగువేసినా లేదా మానవ గౌరవానికి భంగం కలిగించే మరేపనిచేసినా;

4) షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తికి అధికారులు కేటాయించిన లేదా ఆ వ్యక్తికి చెందిన భూమిని ఆక్రమించినా, సాగుచేసినా, ఆ భూమిని వేరే వారికి బదిలీచేయాలని బలవంతం చేసినా;

5) షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తి భూమి లేదా ఆవరణల నుండి అక్రమంగా గెంటివేసినా లేదా ఆ భూమిపై, ప్రాంతంపై నీటిపై వారి అనుభవించే హక్కులకు ఆటంకం కలిగించినా;

6) ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల నిమిత్తం ఆదేశించిన నిర్బంధసేవ కాకుండా మరే విధంగానైనా షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తిని బలవంతంగా బేగార్ లేదా వెట్టిచాకిరీ చేయించడం లేదా నిర్బందపు పనులేమైనా చేయించినా లేదా ప్రలోభపెట్టినా;

7) చట్టం నిర్దేశించిన పద్ధతిలో కాకుండా, షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తిని తాము నిర్దేశించిన పద్ధతిలో ఏదేని అభ్యర్థికి ఓటు చేయాలని లేదా చేయకూడదని మరే విధంగానైనా బలవంతం చేసినా;

8) షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తిపై అబద్ధమైన దెబ్బనేవిధంగా లేదా బాధించే విధంగా దావా వేసినా లేదా క్రిమినల్ లేక ఇతర చట్టపరమైన చర్యలు చేపట్టినా;

9) ప్రభుత్వ అధికారులకు తప్పుడు లేదా ముఖ్యం కాని సమాచారమిచ్చి తద్వారా ఆ అధికారి షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తిపై తన అధికారాన్ని ఉపయోగించి గాయపరచడం లేదా బాధించే విధంగా చేసినా;

10) షెడ్యూల్డు తెగలకు చెందిన వారిని ప్రజలు చూసే విధంగా అవమాన పరచి వేధించినా;

11) షెడ్యూల్డు తెగలకు చెందిన స్త్రీపై దాడి చేసి లేదా ఆమెపై బలాన్నుపయోగించి స్త్రీ గౌరవాన్ని భగ్నం చేసినా;

12) తన అధిపత్య స్థానాన్ని ఉపయోగించి షెడ్యూల్డు తెగలకు చెందిన స్త్రీ ఇష్టానికి వ్యతిరేకంగా ఆమెను శారీరకంగా అనుభవించాలని చూసినా;

13) షెడ్యూల్డు తెగలు ఉపయోగించే నీటిని, వాగులు, తటాకాలు, ఇతర నీటి వనరులను వారికి పనికిరాని విధంగా పాడుచేసినా;

14) షెడ్యూల్డు తెగలు సాంప్రదాయక హక్కుగా ఉపయోగించే బహిరంగ ప్రాంతం గుండా వారిని వెళ్ళవద్దని అడ్డుపెట్టినా లేదా ఇతర ప్రజలు ఉపయోగించే దారి నుంచి వారిని వెళ్ళకూడదని ఆపినా;

15) షెడ్యూల్డు తెగల వారిని వారి ఇల్లు, గ్రామం, నివాస ప్రాంతం లేదా ఇతర ప్రదేశం నుంచి బలవంతంగా వెళ్ళగొట్టినా లేదా అందుకు కారణమైనా, ఆరునెలలకు తక్కువ కాకుండా ఐదు సంవత్సరాల వరకు శిక్ష మరియు జరిమానా విధించబడుతుంది. [1]

4) **షెడ్యూల్డు తెగలకు చెందని వ్యక్తికి శిక్ష :**

1) ఉద్దేశపూర్వకంగా అబద్దపు సాక్ష్యం చెప్పడం ద్వారా షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష జరిమానా పడేటట్లు చేసినా మరియు అటువంటి అబద్ధపు సృష్టించబడిన తప్పుడు సాక్ష్యం వలన షెడ్యూల్డు తెగలకు చెందిన అమాయక వ్యక్తికి మరణశిక్ష విధించబడినా అటువంటి వ్యక్తికి మరణశిక్ష విధించవచ్చు.

2) ఉద్దేశపూర్వకంగా తప్పుడు సాక్ష్యం చెప్పడం లేదా సృష్టించడం ద్వారా షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తికి మరణశిక్ష కాకుండా ఏడేళ్ళు లేదా అంతకు ఎక్కువ శిక్ష విధించేటట్లు చేసినా అటువంటి వ్యక్తికి ఆరునెలలు తక్కువకాకుండా ఏడేళ్ళ వరకు శిక్ష విధించవచ్చు. లేదా ఆ శిక్షను ఏడేళ్ళపైగా వుంచవచ్చు. జరిమానా విధించవచ్చు.

3) షెడ్యూల్డు తెగలకు చెందినవారు ఆస్తినష్టపరచు ఉద్దేశ్యంతో తగులపెట్టిన లేదా ఏదైనా ప్రేలుడు పదార్థముతో నష్టపరిచినా వారికి ఆరు నెలలకు తక్కువ కాకుండా ఏడు సంవత్సరాల వరకు శిక్ష, జరిమానా విధించవచ్చు.

4) షెడ్యూల్డు తెగకు చెందినవారి ప్రార్థనాలయాలకు సంబంధించిన భవనములుగాని లేదా వారు తిరుగాడే భవనములుగానీ లేదా వారి గుడిసె, ఆస్తులుంచు భవనములుగానీ, నష్టపరచవలెననే

1. ఆంధ్రప్రదేశ్ దళితులు - పుస్తకం - కలేకూరి ప్రసాద్ - పుట:77.

ఉద్దేశ్యంతో తగులబెట్టిన లేదా ఏదైనా పేలుడు పదార్థములతో నష్టపరిచినా వారికి యావజ్జీవ కారాగార శిక్ష మరియు జరిమానా విధించవచ్చు.

5) ఇండియన్ పీనల్‌కోడ్ (45 ఆఫ్ 1860) లో 10 సంవత్సరాలు లేదా అంతకు ఎక్కువగా శిక్షపడే నేరాలు షెడ్యూల్డు తెగలకు చెందిన వారిపై కానీ, వారి ఆస్తుల ఎడలగానీ దాడి చేసిన ఎడల వారికా యావజ్జీవ కారాగార శిక్ష మరియు జరిమానా విధించవచ్చు.

6) ఈ అధ్యాయంలో పేర్కొన్న నేరాలు ఏవైనా చేసినపుడు, నిందితుణ్ణి కాపాడే ఉద్దేశ్యంతో విచారణకు కమీషన్ ముందు హాజరు కాకపోయినా లేదా నేరానికి సంబంధించి తప్పు సమాచారమిచ్చినా, నేరానికి విధించే శిక్షను ఆ వ్యక్తికి కూడా విధించవచ్చు.

7) ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా ఈ సెక్షనులో ఉన్న నేరాలను చేసినట్లయితే సంవత్సరానికి తక్కువ కాకుండా ఆ నేరానికి తగిన శిక్షాకాలం ఎంత ఉందో అంత వరకు శిక్ష పొడిగించవచ్చు.[1]

## 1.5. చెంచులు నివసించే ప్రాంతాలు, వాటిపేర్లు, చెంచుల జనాభా, ఇంటిపేర్లు

### చెంచు ప్రాంతాలు :

చెంచులు నివసించే ప్రదేశాన్ని చెంచు ప్రాంతం అంటారు. ఈ ప్రాంతంను నలమల్ల కొండలు లేదా నలమల్ల ప్రాంతం అని కూడా అంటారు. నలమల్ల ప్రాంతం మహబూబ్‌నగర్‌జిల్లా, కర్నూలు జిల్లా, గుంటూరు జిల్లా, ప్రకాశం (ఒంగోలు) జిల్లా, నల్గొండ జిల్లాలను విస్తరించి ఉంది. కావునా, చెంచులు పైన తెలియజేసిన జిల్లాలలో ఎక్కువశాతం నివసిస్తున్నారు. ఇతర జిల్లాలలో చాలా తక్కువ శాతం జనాభా నివసిస్తున్నారు.

చెంచులు నివసించే ప్రాంతాలను పెంటలు లేదా తండాలు అంటారు. ఈ పెంటలలో గుడిసెలను నిర్మించుకొని జీవిస్తున్నారు. 10 లేదా 15 గుడిసెలు ఉన్న ప్రాంతాన్ని 'గూడెం' అంటారు. వీరు mÂ£ß >± Ñ**మహబూబ్‌నగర్ జిల్లాలోని అమ్రాబాద్ మండలం** లోని అప్పాపూర్ పెంట, రాంపూర్, పరహబాద్ పెంట, పుల్లెల చెరువు (గూడెం) పెంట, మల్లెల తీర్థం పెంట, సార్లపెల్లి పెంట, బుషిల్ చెరువు, ఈగల పెంట, పుల్లాయి పెల్లి, దోమల పెంట, మల్లాపూర్ పెంట, మన్ననూర్, అంబగిరి, గీసుగండి, చెంచు పెంట, మద్దిమడుగు పెంట (శ్రీఆంజనేయుడు కొలువైన పెంట)లలో ఉన్నారు.

1. ఆంధ్రప్రదేశ్ దళితులు - పుస్తకం - కలేకూరి ప్రసాద్ - పుట:77.

అదేవిధంగా **బల్మూర్ మండలం** లోని ఊర్ల పెంట, బాణాల, కొండనాగుల, బిల్లకల్, గుడిబండ, అనంతవరం మొదలైన గూడేలలో నివసిస్తున్నారు. అలాగే **లింగాల మండలం** లోని శాయిని పెంట, ఈర్ల పెంట, లింగాల, ఎర్రపెంట, ధారారం, అప్పాయిపల్లి, శ్రీరంగాపురం, చెన్నంపల్లి, బౌరాపురం పెంట, సంగిడి గుండ్యాల, కుడిచింత బైల్, లింగబోరి, మేడి మొల్కల, కొల్లాపూర్ మండలాలలో నివసిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు.

అదేవిధంగా **కర్నూలు జిల్లాలోని** మాదుగుల-ఆత్మకూర్ మండలం, రుద్రకోడూర్, సుండి పెంట-శ్రీశైలం మండలం, మేకల బండ, శిఖరం-శ్రీశైలం మండలం, వెంపెంట-పాములపాడు మండలం, కొట్టాల్ చెరువు-ఆత్మకూర్ మండలం, బైర్లూటి పెంట -ఆత్మకూర్ మండలం, ఇంద్రేశ్వర గూడెం-ఆత్మకూర్ మండలం, పచ్చర్ల పెంట-సిరివల్ల మండలం, అహోబిలం-ఆళ్ళగడ్డ మండలం, పాలెచెరువు, జానాలగూడెం, ఎర్రమఠం, కొత్తపల్లె, సిద్దేశ్వరం లలో జీవిస్తున్నారు.

**ప్రకాశంజిల్లాలోని** తుమ్మెల బైలు -పెద్దదోర్నాల మండలం, చింతల గూడెం-పెద్దదోర్నాల మండలం, పాలుట్ల-ఎర్రపాలెం మండలం, గండిబాయి పెంట-పుల్లెల చెరువు మండలం, గార్లపెంట -పుల్లెల చెరువు మండలం, మురికిమల్లపెంట-ఎర్రపాలెం మండలం, కొమొరోల్ గూడెం-ఎర్రపాలెం మండలం, చిన్నారుట్ల -పెద్దదోర్నాల మండలాలలో చెంచులు నివసిస్తున్నారు.

ఇక **గుంటూరు జిల్లాలోని** మన్యసుల్తాన్ పాలెం-బెల్లంకొండ మండలం, కొల్లురుపెంట -బెల్లంకొండ మండలం, వెల్దుర్ధి-వెల్దుర్ధి మండలం, తేరాల-దుర్గి మండలం, పోలెపల్లి-దుర్గి మండలం, మండాద్రి-దుర్గి మండలం, చెంచుకాలని-మాచర్ల మండలం, శివలింగపురం-వెల్దుర్ధి మండలం, గుడిపాటు చెఋవు-వెల్దుర్ధి మండలం, పట్లీడు-దుర్గి మండలాలలో నివసిస్తున్నారు.

ఇక **నల్లగొండ జిల్లాలోని** గుండ్లపల్లి, గోనబోయినపల్లి-డిండి మండలం, దేవరకొండ -చెన్నంపేట మండలం, తిమ్మాపూర్, నేరెడి కొమ్ము పొగిల్ల, రేకుల గడ్డ, పాతతంభాలపల్లి, గన్నెర్ల పల్లి, రేకులారం, కొత్తతంబాల పల్లి, ఏటిగట్టు, కామరాజుపల్లి, చిత్రియాల ప్రాంతాలలో చెంచులు జీవిస్తున్నారు.

## చెంచు జనాభా :

1991 జనాభా లెక్కల ప్రకారం వివిధ జిల్లాల్లో నివసిస్తున్న చెంచుతెగల జనాభా వివరాలు:

చెంచులు గ్రామాలలో జనాభా = 26,050

చెంచులు పట్టణాలలో జనాభా = 2,384 మొత్తం = 28,434 మంది

| జిల్లాపేరు | | చెంచు జనాభా సంఖ్య (1991 లెక్కల ప్రకారం) |
|---|---|---|
| 1) | శ్రీకాకుళం | 109 |
| 2) | విజయనగరం | 030 |
| 3) | విశాఖపట్నం | 101 |
| 4) | తూర్పుగోదావరి | 354 |
| 5) | పశ్చిమగోదావరి | 600 |
| 6) | కృష్ణా | 894 |
| 7) | గుంటూరు | 5,338 |
| 8) | ప్రకాశం | 5,689 |
| 9) | నెల్లూరు | 299 |
| 10) | చిత్తూరు | 683 |
| 11) | కడప | 122 |
| 12) | అనంతపురం | 37 |
| 13) | కర్నూలు | 3,775 |
| 14) | మహబూబ్‌నగర్ | 5,989 |
| 15) | రంగారెడ్డి | 1,593 |
| 16) | హైద్రాబాద్ | 21 |
| 17) | మెదక్ | 84 |
| 18) | నిజామాబాద్ | 285 |
| 19) | ఆదిలాబాద్ | 231 |
| 20) | కరీంనగర్ | 1,089 |
| 21) | వరంగల్ | 544 |
| 22) | ఖమ్మం | 88 |
| 23) | నల్గొండ | 676 |

ఈ 23 జిల్లాలలోని చెంచులు మొత్తం = 28,434మొత్తం జనాభాలో చెంచుల శాతం = 0.90

## 2011 జనాభా లెక్కల ప్రకారం :

జిల్లాలవారీగా 2011 జనాభా లెక్కల ప్రకారంగా చెంచుల జనాభా. ఈ క్రింది విధంగా ఉంది. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలలోని నల్లమల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న జనాభా ఇంటర్‌నెట్ ఆధారంగా ఐ.టి.డి.ఎ. వారు అందించిన సమాచారం ప్రకారంగా చెంచుల జనాభా 71,190 మంది ఉన్నారు.

| | జిల్లాపేరు | చెంచు జనాభా సంఖ్య (2011 లెక్కల ప్రకారం) |
|---|---|---|
| 1) | శ్రీకాకుళం | 501 |
| 2) | విజయనగరం | 204 |
| 3) | విశాఖపట్నం | 600 |
| 4) | తూర్పుగోదావరి | 1,300 |
| 5) | పశ్చిమగోదావరి | 1,210 |
| 6) | కృష్ణా | 2,110 |
| 7) | గుంటూరు | 10,100 |
| 8) | ప్రకాశం (ఒంగోలు) | 10,209 |
| 9) | నెల్లూరు (పొట్టి శ్రీరాములు జిల్లా) | 1,620 |
| 10) | చిత్తూరు | 1,920 |
| 11) | కడప | 825 |
| 12) | అనంతపురం | 1,190 |
| 13) | కర్నూలు | 10,402 |
| 14) | మహబూబ్‌నగర్ | 13,920 |
| 15) | రంగారెడ్డి | 5,102 |
| 16) | హైద్రాబాద్ | 302 |
| 17) | మెదక్ | 305 |
| 18) | నిజామాబాద్ | 805 |
| 19) | ఆదిలాబాద్ | 2,500 |
| 20) | కరీంనగర్ | 1,100 |
| 21) | వరంగల్ | 1,450 |
| 22) | ఖమ్మం | 450 |
| 23) | నల్గొండ | 3,020 |

2001 జనాభా లెక్కల ప్రకారంగా వార్తాపత్రికల ఆధారంగా చెంచులు సుమారు రమారమి 84,178 మంది నల్లమల అటవీప్రాంతం మరియు ఇతర ప్రాంతాలలో నివసిస్తున్నారు అని తెలిసింది.

ఈ విధంగా ఉన్న చెంచు జనాభా ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ప్రకారం నల్లమల అటవీ ప్రాంతంలోని (5) ఐదు జిల్లాలలో అనగా, మహబూబ్‌నగర్, కర్నూల్, గుంటూర్, ప్రకాశం, నల్గొండ జిల్లాలలో చెంచు జనాభా 37,249 మంది మాత్రమే ఉన్నారని తెలుస్తుంది. గ్రామీణ ప్రాంతం అనగా మిగతా జిల్లాలలో 23,000 మంది ఉన్నారని, 10,000 పదివేలమంది చెంచులు అంతరించి కాలగర్భంలో కలిసారని చెప్పకనే చెబుతున్నాయి.

2001వ సంవత్సరం నుండి మొదట 2011వ సంవత్సరం వరకు అనగా 10 (పది) సంవత్సరాల కాలంలో సంవత్సరానికి 1,000 వెయ్యిమంది చొప్పున 10,000 పదివేలమంది చెంచులు అంతరించిపోయారు అని పత్రికలు చెబుతున్నాయి.

**చెంచులు అంతరించి పోవడానికి ముఖ్యకారణాలు :**

1) చెంచులు అధికంగా మద్యానికి బానిసలు కావడం, అధికంగా సరాయి (సారా) త్రాగి శరీరం మరచి నిద్రించడం ద్వారా మధ్యరాత్రి వేళల్లో దాహం వేస్తే నీళ్ళు ఇవ్వలేని స్థితిలో తోటివారు ఉండటం మూలాన గొంతు సొర (స్వరం దగ్గరికి) అవటం మూలాన గాలి ఆడనిస్థితిలో మరణిస్తున్నారు.

2) చెంచులు సమయానికి ఆహారం భుజించరు. అడవి మాంసం అడవిలో దొరికే ఏవో కందమూలాలు తింటారు. అది తిని బండలపై ఉన్న నీటిని త్రాగి అనేక రోగాలు వచ్చి చనిపోతున్నారు. ఉదా : కడుపులో బల్లలు (గడ్డలు), క్యాన్సర్ కణితలు, మలేరియా, కలరా లాంటి రోగాలతో చనిపోతున్నారు.

3) సమయానికి ఆహారం భుజించక కడుపులో పుళ్ళు (వ్రణాలు) ఏర్పడి అల్సర్ వ్యాధిగా మారి సరైన వైద్యం అందక చనిపోతున్నారు.

4) అడవిలో శుభ్రమైన నీరు బోరుబావులు లేక, ప్రభుత్వం అడవిలో పెంటలకు దూరంగా బోర్‌బావి వేసినా, ఆ బోర్‌బావి నీరు శుభ్రంలేక, ఫ్లోరిన్, క్లోరిన్ వంటి మూలకాలు అధికమైనటువంటి నీటిని చెంచులు సేవించడం ద్వారా చెంచులు వికలాంగులుగా మారుతున్నారు. దొడ్డుకాళ్ళు ఏర్పడి వంకరకాళ్ళు, ఎముకల విరుగుడు వ్యాధి సోకి ఆ విధంగా చెంచులు చనిపోతున్నారు.

దోమల వలన మలేరియా, డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ విధంగా కూడా మరణిస్తున్నారు.

5) చెంచులు అడవిలో జీవించడం ద్వారా నాగరికత తెలియక, ప్రతిరోజు స్నానం చేసి ఉతికిన బట్టలు వేసుకోవాలి, లేకపోతే శరీరానికి చర్మవ్యాధులు ఏర్పడి చర్మానికి తెల్లపొడ, నల్లపొడ లాంటి సొరియాసిస్ అనే వ్యాధులు వస్తాయి అని తెలియదు. వీరు పుట్టుకతో బీదవారు కావడం. సరైన వస్త్రాలు ధరించకపోవడం, ధరించిన వస్త్రాలను తిరిగి ఉతుకకపోవడం మూలాన చర్మవ్యాధులు సోకి సరైన వైద్యం అందక మరణిస్తున్నారు.

6) చెంచులు అడవిలో నుండి దగ్గరగా ఉన్న పట్టణాలకు వెళ్ళి సరుకులు తీసుకొని తమ గూడెంకు వెళ్ళేముందుగా మధ్యదళారులు అమ్మే సరాయిని త్రాగి శరీర స్థితిని కనుక్కోకుండా, విషమించిన (మత్తు) నిషాతో ఒళ్ళు మరచి రోడ్డుపై నడుచుకుంటూ తమ పెంటకు పయనం అవుతారు. రోడ్డుపై వచ్చే వాహనాలు తగలడం ద్వారాకూడా చెంచులు చనిపోతున్నారు. తగిలించిన వ్యక్తి సులువుగా తప్పించుకుంటున్నాడు.

7) చెంచులు అడవి మృగాల దాడిలో కూడా చాలామంది చనిపోతున్నారు.

8) చెంచులు అడవిలో ఉన్న విషసర్పాల కాటు మూలాన చనిపోతున్నారు.

9) చెంచుల గుడిసెలు తగలబడి, గుడిసెలో రాత్రివేళలో నిద్రిస్తున్నవారు ఉన్నచోటే చనిపోతున్నారు. ఈ విధంగా అనేక కారణాలు మనకు గోచరిస్తాయి.

## చెంచుల ఇంటిపేర్లు

ఉడుతల, ఉడుతనూరి, తోకల, నిమ్మల, కనిమోని, దాసరి, చిగుర్ల, మండ్లి, నల్లపోతుల, మెరుపు, దంసాని, చెవుల, పిట్టల, కాట్రాజు, బల్మూరి, బొజ్జ, తాటి, చేవూరి, పన్నూరి, కన్నెబోయిన పోట్లూరి, తుపాకుల, అక్కెం, మేకల, కుడుముల, యాకసిరి, కాసిపోయిన, మర్రిపల్లి, చిట్టెల ఈ విధంగా చెంచుల ఇంటిపేర్లు ఉంటాయి.

## 1.11.1. చెంచుల దేవతల పేర్లు

చెంచులు శివయ్య, బ్రహ్మరాంబ (పార్వతి) దేవిని వివిధ రకాలుగా మారుపేర్లతో పిలుచుకొంటారు. వారిని అమితభక్తితో పూజిస్తారు.

చెంచులక్ష్మీ, గారెల పోషమ్మ, గారెల మైసమ్మ, ఈదమ్మ, పెద్దమ్మ, ఎల్లమ్మ, అంకాలమ్మ, మల్లమ్మ, బౌరమ్మ (బ్రహ్మరాంబ) మొదలైన పేర్లతో, కాళికామాత పార్వతీదేవిని కొలుస్తారు.

భయన్న (భైరవుడు), పోతురాజు, పులి ఈరడు, లింగమయ్య, గుర్వయ్య, శివయ్య, నరసింహుడు, రాముడు, శ్రీకృష్ణుడు, వెంకటేశ్వరస్వామి మొదలైన పురుషదేవతలను కొలుస్తారు. తమ ఇలవేల్పు అయిన శివున్ని – భయన్న (భైరవుడు), పోతురాజు, పులిఈరుడు, లింగమయ్య, గుర్వయ్య, శివయ్య మొదలగున్న మారుపేర్లతో ఆ స్వామిని కొలుస్తారు. కొందరు చెంచులు, రామున్ని, శ్రీకృష్ణున్ని, నరసింహ్మున్ని, వెంకటేశ్వరస్వామిని విష్ణురూపాయ పేర్లలతో ఉన్న భగవంతున్ని ప్రార్థిస్తారు. వందశాతం మందిలో వీరు ఎక్కువగా శివున్నే ఆరాధిస్తారు.

## 1.11.2. చెంచుల పూజావిధానం

చెంచులు దైవభక్తి కలవారు. వీరు తెల్లవారుజామున గుడిసెకాడి కోడి లేదా అడవికోడి కూయంగానే లేచి చెలిమెలో లేదా పారే సెలఏటిలో కుంకుడుకాయలు శరీరానికి రుద్దుకొని స్నానం చేస్తారు. చెంచుల కులపెద్ద అయిన వ్యక్తి మాత్రమే. పూజావిధానంలో పాల్గొంటారు. నల్లమల్ల ప్రాంతంలోని చాలా ప్రదేశాలలో కొండలలో శివుని యొక్క దేవాలయాలు ఎక్కువగా ఉన్నాయి. శివయ్య చెంచుల కులదేవునిగా పూజిస్తారు. దేవాలయం దగ్గర చెంచుకులపెద్దనే పూజారిగా (అర్చకుడి)గా బాధ్యతలు నిర్వహిస్తాడు. ఉదా – కర్నూలు జిల్లాలోని శ్రీశైలం, మహబూబ్‌నగర్‌జిల్లాలోని సలేశ్వరం, ఉమామహేశ్వరం. కాని ఇప్పుడున్న పరిస్థితులలో మాత్రం చెంచు కులపెద్దకు మంత్రోచ్చరణ రాని కారణంగా పూజ నిర్వహించలేరని దేవాలయానికి సహాయ కార్యక్రమంలో పాల్గొనేలాచేసి, పూజావిధానం నుండి తొలగించడం జరిగింది. నల్లమల్ల ప్రాంతంలోని ఎండోమెంట్ దేవాదాయ ధర్మాదాయశాఖవారి ఆధీనంలో లేని గుడులలో మాత్రమే చెంచులు పూజాకార్యక్రమము నిర్వర్తిస్తున్నారు. ఉదా – సలేశ్వరం దేవస్థానం (నల్లమల్ల మహబూబ్‌నగర్ జిల్లా) లింగాల మండలంలో ఉన్న దేవాలయం చెంచుల ఆధీనంలో కొనసాగుతుంది. సలేశ్వరం జాతర పేరుమీదుగా వచ్చిన (హుండీ) – డబ్బులు ఆ ప్రాంతానికి

చెందిన చెంచులు అందరు పంచుకుంటారు. ముందు ఉండి కార్యక్రమం నడిపించిన పెద్దలు కొద్దిగా ఎక్కువ డబ్బులు స్వీకరిస్తారు. చెంచు కులపెద్ద పూజారి. కొలనులో లేదా సెలయేటిలో స్నానం చేసి మొలకు చిన్నని బట్ట ధరించి శరీరానికి చేతులకు, విబూధిని మూడు శివుని నామాలుగా పూసుకొని నుదురుకు శివుని మూడోకన్నులా కుంకుమ బొట్టు ధరించి అడ్డంగా మూడు నామాలు పూసుకొని దేవునికి అడవి మల్లెలు, మోదుగపుష్పాలు, నేరడిపత్రి మొదలగున్నవి దేవునికి సమర్పించి, అన్నాన్నే నైవేద్యంగా నేరడి ఆకులో దేవునికి సమర్పిస్తారు. దైవదర్శనానికి వచ్చిన చెంచులకు నుదురుకు తెల్లని విబూదిని పూసి ప్రసాదాన్ని ఇచ్చి పంపిస్తాడు. చెంచుల కులపెద్ద పూజారి ప్రధాన అర్చకుడు. దేవునిని వచ్చే ఆదాయం ముందుగా కులపెద్దలు మరియు కొద్దిగంత అక్షరజ్ఞానం ఉన్నవారు. 50% (యాభైశాతం) పంచుకుంటారు. మిగతా 50% (యాభైశాతం) అక్కడ ప్రజలను కంట్రోల్ చేసిన చెంచులు ఇతర కులస్తులకు రోజువారీ కూలీగా డబ్బులు చెల్లిస్తారు.

**చెంచుల ఆధీనంలో ఉన్న నల్లమల్ల ప్రాంత దేవస్థానాలు – పుణ్యక్షేత్రాలు :**

## 1.11.3. శ్రీశైల చెంచు మల్లన్న చరిత్ర

ఆధునిక చరిత్ర (కర్నూలు జిల్లా, సున్నిపెంట మండలం)

"వాగర్థా వివసంప్రక్తౌ వాగర్థ ప్రతిపత్తయే
జగతః పితారౌ వందే పార్వతీ పరమేశ్వరౌ"

మానవ సృష్టికి ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరులకు మా నమస్సుమాంజలి. ప్రపంచం విశాలమైనది. కాలం అనంతమైనంది. విశాల ప్రపంచంలో, అనంత కాల ప్రవాహంలో మానవ జన్మ మహోన్నతమైన మానవుడు దర్శించినంతనే మోక్షాన్ని ప్రాప్తింపచేసే పుణ్యప్రదేశం శ్రీశైల మహాక్షేత్రం, శ్రీశైల మల్లికార్జున లింగం ద్వాదశ జ్యోతిర్లింగములలో ఒకటి. నల్లమల కొండల్లోని శ్రీపర్వతం మీద నిలిచి ప్రజలను చల్లగా చూచే కరుణామయుడు మహాదేవుడు.

శ్రీశైల పుణ్యక్షేత్రం మహిలో వెలసిన కైలాసమని ఆస్తిక హైందవ భావన. ఈ క్షేత్రములో ప్రతి అంగుళము పుణ్యస్థలమే. సాక్షాత్తు పరమశివుడు కూడా శ్రీశైలాన్ని స్థిరనివాసంగా చేసుకోవడంవల్లనే బ్రహ్మహత్య క్రతు విధ్వంసము సోదరీసుత సంహరములాంటి పాపాల నుండి విముక్తుడైనాడని మన సాహిత్యం చెబుతుంది. అనేక దేవాలయాలతో, శిఖరాలతో, తీర్థరాజాలతో ప్రకృతి రమణీయ కథలో వెలుగొందుతున్న శ్రీశైలక్షేత్రం ఓ పుణ్యనిధి.

చంద్రవతి అనే భక్తురాలు ఈ స్వామిని అనునిత్యం మల్లికా పుష్పాలతో అర్పించేదట ! అందువలనే ఈ స్వామికి మల్లికార్జునస్వామి అనేపేరు సుప్రసిద్ధమైనదంటారు. అష్టాదశ మహాశక్తులలో ప్రధానమగు భ్రామరీ శక్తి శ్రీశైల క్షేత్రములో భ్రమరాంబా రూపమున అవతరించినది. భ్రమరం అంటే తుమ్మెద అని అర్థం. అది సార్థకం చేస్తున్నట్టుగా భ్రమరాంబాదేవి గుడి గోడ వద్ద ఉన్న రంధ్రం దగ్గర చెవిపెట్టి ఆలకిస్తే ఎప్పుడూ భ్రమరనాదం వినవస్తుంది.

సుప్రసిద్ధమైన క్షేత్రమైన శ్రీశైలంలోనే శంకరాచార్యుల వారు తపస్సుచేసి అద్వైత జ్ఞానాన్ని పొంది భారతదేశంలో వైదికధర్మాన్ని, ఆధ్యాత్మికతను పునరాజ్జీవనము చేశారు. సుప్రసిద్ధ బౌద్ధమతాచార్యుడు, ఆచార్య నాగార్జునుడు శ్రీశైలాన్ని దర్శించి పులకించిపోయాడట ! చక్రవర్తులైన శ్రీకృష్ణదేవరాయలు, శివాజీ, ఈ దేవాలయానికి కట్టుదిట్టమైన గోపురాలను నిర్మించి ఆలయాభివృద్ధికి ఎంతో సహాయం చేశారు.

## శ్రీశైలం ప్రాజెక్ట్ :

శ్రీశైల క్షేత్రానికి ఆనుకొని కృష్ణానది ప్రవహిస్తుంది. కృష్ణానదిపైన ఎత్తైన కొండల నడుమ జలజలా జాలువారే జలపాతంనకు ఆనకట్టవేసి నీటిని ఆపి జలవిద్యుత్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. జలవిద్యుత్ కేంద్రాలు, ఎడమవైపు ఒకటి కుడివైపు ఒకటి నిర్మించడం జరిగింది. ఈ నిర్మాణం కర్నూలు జిల్లాకు (6) ఆరుగేట్లు, మహబూబ్‌నగర్‌జిల్లాకు (6) ఆరుగేట్లను కలిపి మొత్తం ప్రాజెక్ట్ (12) పన్నెండు గేట్లతో నిర్మాణం చేయడం జరిగింది. ఈ నిర్మాణమును అప్పటి (మాజీ) ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు నిర్మింపచేశారు. ఈ యొక్క ప్రాజెక్ట్ నిర్మాణంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరుగారు నిర్మాణ రూపకల్పన చేయడం జరిగింది. ఈ ప్రాజెక్ట్‌ను నీలం సంజీవరెడ్డి ప్రాజెక్ట్‌గా ప్రభుత్వంవారు నామకరణం చేశారు.

శ్రీశైలానికి ఆనుకొని ఉన్న కృష్ణానదిలో వివిధ రాష్ట్రాల నుంచి మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన భక్తులు పాపాలు పోవాలి అనే ఆశతో, నమ్మకంతో పాపనాశనంగా భావించి కృష్ణానదిలో స్నానం చేస్తారు. భక్తుల వారి వారి కుటుంబాలు చల్లగా ఉండాలని దేవునికి తలనీలాలు సమర్పిస్తారు.

## ముగింపు :

భారతదేశంలో నివసిస్తున్న నాగరిక జాతులతోపాటు ఆదిమతెగలు ఈనాటికి తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటున్నాయి. ఆదిమజాతుల్లో ఒకటైన చెంచులది విశిష్టమైన గిరిజన తెగ, ఆచారవ్యవహారాలు, కట్టుబాట్లు, వస్త్రధారణ, మాటలతీరు ఇతర గిరిజన తెగలకు భిన్నంగా ఉంటుంది. ఇక గోత్రాల విషయానికి వస్తే, గోత్రముల లక్షణాలైన మాతృస్వామిక గోత్ర విధానము మరియు పితృస్వామిక గోత్ర విధానము రెండింటిని పాటిస్తారు.

చెంచులు మొదట సంచారజీవులుగా వుండి తరువాత పెంటలలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు, నాగరిక సమాజానికి దూరంగా అడవిలోని గూడేలలో (తండా) (పెంట) నివసిస్తున్నారు. వీరికి దైవభక్తి ఎక్కువగా ఉంటుంది. వీరి పరిధిలో ఉన్న దేవాలయాలలో వీరే పూజారులుగా ఉండి, పూజా విధానాలను నిర్వర్తిస్తారు. ఉదా : శ్రీశైలం, సలేశ్వరం, మల్లెల తీర్థం, మల్లయ్యలొద్ది దేవస్థానాలలో ప్రతిరోజు చెంచుదేవరనే మొదటి పూజ నిర్వహించిన తరువాత కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ముఖ్యంగా సలేశ్వర పుణ్యక్షేత్రం మరియు మల్లెల తీర్థ పుణ్యక్షేత్రం వీరి యొక్క ఆధీనంలో పూర్తిగా పూజాకార్యక్రమాలు జరుగుతాయి. అచట ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమినాడు చెంచుల జాతరను ప్రారంభిస్తారు. ఈ జాతర పండుగ (5) ఐదు రోజుల వరకు ఉంటుంది.

.........

# అధ్యాయం-2

# చెంచుల జీవన విధానం

## (సాధారణ జీవనం)

చెంచుల జీవనవిధానము ఈ క్రింది విధముగా పలురకాలుగా మనకు గోచరించుచుండును. వారి ముఖ్యవృత్తి వ్యవసాయము దాని విధానము, ఆహారపు అలవాట్లు (పోషణ), వేటాడటము, అడవిలో దొరికే వనరులు - వంటచెఱకు, తేనెసేకరణ, తేనెటీగల పెంపకము, ఇప్పపలుకు సేకరణ, ఇప్పపువ్వు సేకరణ, సారాయి తయారీ, కానుగ పలుకు సేకరణ, సుగంధపాలేర్లు (బుడ్డపాలేర్లు), గెంచు గడ్డలు (చెంచు గడ్డలు), జిగురు సేకరణ (గోందు)-అమ్మకము, చీపురుకట్టల సేకరణ - ఉపయోగము, అమ్మకము, అడవిగడ్డి సేకరణ-ఉపయోగము-అమ్మకము, మేదుగాకు సేకరణ, మాడుపాకు సేకరణ మొదలగు పలురకాలుగా చెంచులు జీవనాన్ని సాగిస్తారు.

చెంచులు జీవించడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. తనను తాను రక్షించుకొంటూ, తన కుటుంబాన్ని రక్షిస్తూ జీవనోపాధి కొరకు శతవిధాల ప్రయాసాలకు గురవుతున్నారు. తను జీవించడానికి చేసే ప్రయత్నమే జీవనవిధానము అనవచ్చును. వేలాది సంవత్సరాలుగా తమ జీవన విధానాన్ని ఏ మాత్రం మార్చుకోని ఆదిమ తెగలలో చెంచు తెగను మొట్టమొదట పేర్కొనవలసి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొద్దిపాటి విస్తీర్ణం మధ్య ప్రాంతంలో చెంచులు ఎక్కువగా నివసిస్తున్నారు. కృష్ణానదికి ఇరువైపులా వీరి నివాస ప్రాంతాలు ఉన్నాయి.

దక్షిణాన నల్లమల అడవులు, ఉత్తరాన దట్టంగా చెట్లు ఉన్న పీఠభూమి ప్రాంతం చెంచులకు నివాస ప్రాంతం. జిల్లాలవారీగా చూస్తే మహబూబ్‌నగర్ జిల్లా, కర్నూల్‌జిల్లా, గుంటూర్ జిల్లా, ప్రకాశం జిల్లా, నల్గొండ జిల్లాలలో వీరు ఎక్కువగా నివసిస్తున్నారు. చెంచులు ఇప్పటికీ వ్యవసాయానికి పూర్వదశ అయిన ఆహారసేకరణ దశలోనే జీవితం గడుపుతున్నారు. చెట్లవేళ్ళు, దుంపలు, పళ్ళు, తేనె సేకరించడంతోపాటు పెద్దవి, చిన్నవి జంతువులను బాణాలతో (అంబు) వేటాడతారు.

భూమిని తవ్వడానికి ఒక సూదైన కట్టె లేదా చిన్నగడ్డ పలుకు మరియు గడ్డపారను వాడతారు. ఎక్కడైతే గెంచుగడ్డలు, బుడ్డపాలేర్లు ఉన్న తీగ ఉన్నదో అచట చూసి తోగుతారు. జంతువులలో

సరిసృపమైన ఉడుమును వేటాడేటప్పుడు అది మనుషులు అలికిడి విని పొదలలో లేదా చెట్టు ఎక్కుతుంది. ఒక్కొక్క మారు పుట్టలో ఉన్న రంధ్రాలలోకి వెళుతుంది. అప్పుడు చెంచులు ఆ పుట్టను త్రవ్వుతారు. దానిని పట్టి కాళ్ళు ముందు చేతులు విరిచి బ్రతికి ఉండగానే చంపి కట్టెలు పేర్చి (అగ్నిని) నిప్పును (మంటను) వెలిగించి కాలుస్తారు. కాల్చిన ఉడుమును శరీరము (పొట్ట) పై భాగం పోయే విధంగా వారి చేతిలో ఉన్న కత్తితో లేదా బాణం (అంబు)తో గీకి శుభ్రంచేసి వంటచేసుకొని భుజిస్తారు. (తింటారు) వీరు ఇంకా కాలం చెల్లిన ఆహారసేకరణ పద్ధతులనే అనుసరిస్తున్నారు.

దక్షిణ భారతదేశంలో ఆహారసేకరణ పద్ధతులు పోయి వ్యవసాయ పద్ధతులు అభివృద్ధిచెందిన దశలో చాలా గిరిజన తెగలు గ్రామాలలో స్థిరపడి వ్యవసాయాన్ని చేపట్టాయి. అయితే చెంచులలో అత్యధికులు వ్యవసాయాన్ని ప్రతిఘటించి మార్పును ఆపలేక తామే అడవుల లోతట్టు ప్రాంతాలకు తరలి (వలస) వెళ్ళినట్లు చెబుతారు. ఆ విధంగా వారు సాంకేతిక అభివృద్ధి నుంచి దూరమైపోయారు. కొంతమంది చెంచులు గ్రామాల శివార్లలో స్థిరపడి అడవికి దగ్గరగా ఉన్న బీడుభూములలో ఉన్న చెట్లను నరికివేసి అందరిలాగే వ్యవసాయం చేస్తున్నవారు చాలా కొద్దిమంది ఉన్నారు. అడవితో ఉన్నవారు పోడు వ్యవసాయం చేస్తూ అడవిలో నివసిస్తున్నారు. వీరు తమ ఇరుగు పొరుగు గ్రామాలలోని ప్రజల సాంస్కృతిక, వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ స్థిరవ్యవసాయదారులుగా జీవిస్తున్నారు.

## 2.1. వ్యవసాయ విధానం (పోడు వ్యవసాయం)

ఈ చెంచుల వ్యవసాయాన్ని పోడు వ్యవసాయం అంటారు. వీరు ఎత్తైన కొండచరియలపై నివసించడం మరియు నీటివసతిలేని ప్రదేశంలో నివసిస్తారు. నీటివసతి ఉన్న దగ్గర అడవి జంతువులు క్రూరమృగాలు వస్తాయి అనే ఆలోచనతో కొండచరియల అంచులలో ఎక్కువగా గుడిసెలు వేసుకొని జీవిస్తారు. కొండచరియల క్రింద సమతల ప్రదేశంలో రాళ్ళు తొలగించి చెట్లు నరికి వారు మచ్చిక చేసుకొన్న పశువులతో దున్ని విత్తనాలు వరుసక్రమంలో వేయకుండా చల్లుతారు. దున్నటానికి అడవిలోని వంకనైన కర్రను గొడ్డలితో లేదా కత్తితో చెక్కి మొనభాగం కొచ్చెగా చేసి కాడి మాకుకు కాడి ఎద్దులను కట్టి దున్నుతారు.

ఇప్పుడు ప్రస్తుతం చెంచులు కొత్త ప్రదేశాలలో అడవిలో సమతలంగా ఉన్న ప్రదేశాలలో నివసిస్తున్నారు. వీరు రోడ్డుకు దగ్గరగా బస్సు సౌకర్యం ఉన్న అడవి ప్రదేశంలో నివసిస్తున్నారు. కొందరు అడవికి దగ్గరగా ఉన్న గ్రామాలలో నివసిస్తూ, ఇతర ప్రజలు ఏ విధంగా వ్యవసాయం

చేస్తున్నారో గమనించి చెంచులు కూడా ఆధునిక పద్ధతిలో వ్యవసాయం నేర్చుకొని అనేక రకాల పంటలను పండిస్తున్నారు. ప్రభుత్వం వారు కూడా ఈ చెంచులకు సబ్సిడిగా బ్యాంకు ఋణాలు ఇస్తున్నది. రైతులకు బ్యాంకువారు ఇన్సూరెన్స్ చేయడం జరిగినది. వీరికి ప్రభుత్వంవారు సహాయసహకారాలు అందిస్తున్నారు. ఇదియేకాక పంట నష్టపరిహారం ఎకరాకు 1,000 (వెయ్యి రూపాయలు) లేదా 1,500 (పదిహేను వందల) చొప్పున జిల్లా, జిల్లాలస్థాయిలో కలెక్టర్ల ఆదేశానుసారంగా ఋణ మాఫీలు ఇస్తున్నారు. చెంచులు పండించే పంట వర్షాధార పంట. దీనిని వర్షాధార వ్యవసాయం అంటారు. విత్తనాలను వర్షాకాలంలో చల్లుతారు లేదా విత్తుతారు. వీరు అందరు కలిసి ఒకరి పొలంలో ఒకరు పనిచేస్తారు. వీరు డబ్బులు ఆశించకుడా ఒకరినొకరు పరస్పరం సహాయసహకారాలతో వ్యవసాయ పని చేసుకొంటారు. వీరి యొక్క ప్రధాన పంటలు జొన్నలు, రాగులు, మొక్కజొన్నలు, సజ్జలు, కందులు, ఎక్కువగా పండిస్తారు. జొన్న, రాగులు, మొక్కజొన్న, సజ్జలు, కందుల విత్తనాలను సమీపంలోని పెద్ద గ్రామంలో కాని మండలాలలోని ప్రభుత్వ గిడ్డంగుల దగ్గర వెళ్ళి వ్యవసాయభూముల పట్టా పాస్ బుక్కులు చూపించి సబ్సిడీలో తక్కువ ధరలకు విత్తనాలు తెచ్చుకొంటున్నారు. నవయుగానికి నాందిపలికే చెంచులు. ప్రస్తుతం వారిలో కూడా చదువుకొన్నవారు ఉండటంతో గ్రామాలలో, మండలాలలో జరిగే విషయాలను తెలుసుకొని వీరు కూడా పాటిస్తున్నారు.

చెంచులు పండించిన పంటను వస్తుమార్పిడి పద్ధతిలో ఒకరు పండించిన పంటలలో కొద్ది కొద్దిగా పంటమార్పిడి చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఉదా : ఒకరు జొన్నలు పండిస్తే ఇంకొకరు అపరాలు (పప్పుదినుసులు పండిస్తున్నారు. ఒకరికి అవసరం మేరకు ఇంకొకరు పంటమార్పిడి చేసుకుంటున్నారు. ఈ వస్తుమార్పిడి విధానం ఇప్పటికీ చెంచులలో కొనసాగుతూనే ఉంది.

## పోడు వ్యవసాయం :

చెంచులు పోడు వ్యవసాయం చేయడానికి పెద్దగా శ్రమ పడనక్కరలేదు. ఎక్కువ శ్రద్ధ చూపనక్కర లేదు. ఎరువులు వేయనవసరంలేదు. వర్షాకాలం ముందు గొడ్డలితో చెట్లను, పొదలను నరికి వేస్తారు. నిప్పు పెట్టి వాటిని తగలబెడతారు. తర్వాత  చెంచులు తాము కోరుకున్న విత్తనాలు వెదజల్లుతారు. తర్వాత పంట పండించాల్సిన బాధ్యత ప్రకృతిదే. ఈ పోడు వ్యవసాయం 8,000-10,000 సం॥ల నుంచే పోడు వ్యవసాయం జరిగిన దాఖాలాలు ఉన్నాయి. కొత్తరాతి యుగానికి చెందిన మానవులే ఈ పద్ధతిన వ్యవసాయం చేశారు.

చెంచులు తమ ఇతర ఆహార అవసరాల కోసం అడవుల్లో దొరికే దుంపలను, పండ్లను, సేకరించుకొంటారు. అలాగే తమకు ఇష్టమైన జంతువులను కూడా వేటాడి కాల్చుకొని తింటారు.

ఇప్పుడు ప్రస్తుతం ఈ పోడు వ్యవసాయం నిషేధించి మండలస్థాయిలో గ్రామస్థాయిలో వ్యవసాయం చేస్తున్న అధునాతన పద్ధతులను అనుసరిస్తున్నారు.

ప్రభుత్వం భూములను చెంచులకు ఇవ్వడం జరిగింది. ఈ కారణంగా మానవ సమాజంలోకి గ్రామాలలోకి వలస వచ్చారు. వీరు ఊరికి చివరలలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. వీరు విద్యావంతులు కానందున వ్యవసాయ విధానం తెలియక, బీడు భూమిగా వదలి వేస్తున్నారు. ఇదే అదునుగా చేసుకొని కొందరు వారికి డబ్బులను బాకీగా ఇచ్చి, మిత్తి (వడ్డీ) డబ్బుల క్రింద తన భూమిని కౌలుకని చెప్పి వ్యవసాయం చేస్తూ లక్షల లాభాలు ఆర్జించినవారు ఉన్నారు.

ఈ విధంగా చెంచుల భూమి అన్యాక్రాంతమయింది. చెంచుల తెగ పెద్దల స్థానంలో బయటివారికి తెగల నాయకత్వం అప్పగించారు. మైదాన ప్రాంతానికి చెందినవారు, సాధారణంగా, వ్యవసాయదారులు, వడ్డీ వ్యాపారులు, వ్యాపారులు భూములను ఆక్రమించుకొని సుఖంగా హాయిగా జీవిస్తున్నారు. చెంచుల దగ్గర ఉన్నటువంటి ఆవులను గేదెలను, మేకలను, తక్కువరేటుకు కొనుగోలు చేసుకొని వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని మోసం చేసి, ఇతరులు సుఖపడుతున్నారు.

చెంచులు ఆవులను, మేకలను పోషిస్తున్నారు. ఆవులను మచ్చిక చేసుకొని వ్యవసాయానికి, పాల ఉత్పత్తికి వినియోగించుకుంటున్నారు. మేకలను పెంచి అమ్ముకొని వచ్చిన డబ్బుతో కాలం వెళ్ళదీస్తున్నారు. చెంచులు సురపాన (మద్యపాన) ప్రియులు కావడంతో వారికి మద్యం తాపించి ఎంతో కొంత డబ్బు చేతిలో పెట్టి, ఆవులను, గేదెలను, మేకలను చెంచుల పెంటల నుండి (గూడెం) ఇతరులు తీసుకొని వస్తారు. ఈ విధంగా అమాయకపు చెంచుల జీవితాలతో ఆటలాడుతుంది. ఈ సభ్యసమాజం.

## చెంచుల భూమి అన్యాక్రాంతం :

ఇటీవలి గణాంకాల ప్రకారం షెడ్యూల్డ్ తెగకు చెందిన చెంచులు 80% జనాభా వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారు. ఈ చెంచు గిరి పుత్రులకు భూమి పట్ల అపారమైన ఆపేక్ష ఉంటుంది. శతాబ్దాలుగా చెంచులకు తెలిసిన ఉపాధి మార్గం వ్యవసాయం. ఈ చెంచు జనాభాలో 5% మంది ఉపాధి కొరకు వలసలు వెళుతున్నారు. 14% శాతం మంది అడవిలో దొరికే వనరులపై ఆధారపడి

## సారాయి తయారీ - స్వీకరణ - నష్టం :

చెంచులు సారాయి తయారు చేసుకొని దానిని ప్లాస్టిక్ క్యాన్‌లలో నిల్వచేసుకొని త్రాగుతారు. ఇంకొందరు తయారుచేసే మధ్యదళారుల నుండి కొని తెచ్చుకొని స్వీకరిస్తారు. ఈ సారాయిని ఎక్కువగా నల్లమల్ల ప్రాంతములోని జిల్లాలో అనగా మహబూబ్‌నగర్, కర్నూల్ జిల్లాల వాసులు సారాయిని తయారుచేసి స్వీకరిస్తారు. తయారుచేసే పరిస్థితి లేకపోతే సారాయి తయారుచేసే ఇతరుల నుండి సేకరించి స్వీకరిస్తారు. పైన తెలియచేసిన జిల్లాలలోనేకాక, గుంటూర్, ప్రకాశం, నల్గొండ జిల్లాలలో చెంచులు మద్యాన్ని సేవిస్తారు.

## సారా తయారుచేసే విధానం :

చెంచులు అడవిలో దొరికే ఇప్పపూలను ఎండలో ఆరపెట్టి కొట్టెలలో లేదా గొనసంచులలో నిల్వచేస్తారు. వాటిని సారాయి తయారీలలో ఉపయోగిస్తారు. సారాయి తయారుచేసే విధానములో మహిళలు కీలక పాత్ర వహిస్తారు. పురుషులు ఇప్పపూలు తేవడం మరియు దగ్గరలోని ప్రాంతాలకు వెళ్ళి కిరాణం దుకాణాలలో నల్లబెల్లం తేవడంలో పాత్రవహిస్తారు. ఒక్కొక్కమారు పురుషులు, స్త్రీలు ఇద్దరు సారాయి తయారీలో భాగస్వాములౌతారు.

## సారాయి తయారీకి ఉపయోగించే వస్తువులు :

1) కుండ (కడవ), 20 లీటర్లు లేదా 25 లీటర్ల నీళ్ళు పట్టేది. ఈ కడవ మట్టితో కుమ్మరింటివారు తయారు చేసింది.

2) తొట్టి : ఇది కూడా కుమ్మరివారు మట్టితో తయారుచేసింది. ఈ తొట్టి కుండ మూతి భాగానికి అమరుస్తారు.

3) చెక్క : చెక్క వెడల్పుగా గుండ్రముగా తొట్టికి సరిపోయే విధంగా తయారుచేస్తారు. దీనిని వడ్రంగంవారు తయారుచేస్తారు. చెక్క భాగం గుండ్రంగా ఉన్న భాగానికి ఏదో ఒక చివరన చిన్నగా కాలువ మాదిరిగా గుంటను ఏర్పాటుచేస్తారు. ఈ గుంట నుండి సారాయి కారుతుంది. సారాయి కారేచోట ఒక పైపును అమరుస్తారు.

4) పైపు, సన్నని నాళం మాదిరిగా ఉండే ఒక మీటరు (2) రెండు మీటర్ల గొట్టం. ఈ గొట్టంను రబ్బరుతోకాని ప్లాస్టిక్‌తోకాని తయారుచేస్తారు.

5) బట్ట : ఈ బట్ట ఒకటి లేదా (2) రెండు మీటర్ల పొడవు ఉన్నది వాడతారు. బట్ట గుడ్డను ఎర్రని మట్టిని తెచ్చి మెత్తగా నీటితో చేసి బట్టను దానికి అంటేటట్లుగా మట్టిని గుడ్డకు పట్టిస్తారు. మొదలగున్న వస్తువులేకాక ;

(1) ఇప్పపువ్వు (2) బెల్లం (నల్లనిది), ద్రాక్షపండ్లు లేదా అరటిపండ్లు, ఆపిల్‌పండ్లు (3) తుమ్మచెక్క (4) పటికను సారాయి తయారీలో ఉపయోగిస్తారు.

## సారా తయారీ పద్ధతి :

చెంచులు వారి గుడిసెలలో ప్లాస్టిక్, బుంగీలను లేదా కుండలను, ఒక మూలకై భూమిలో నాటుతారు. దానిపై ఒక మూతను ఉంచి మట్టివేసి ఇల్లు మొత్తం అలుకుతారు. బుంగీని భూమిలో లోతుకు నాటడం ద్వారా భూమి సమపాలంగా కనపడేటట్లుగా ఇల్లు మొత్తం అలుకుతారు. ఈ విధంగా అలికిన దానిని ఇతర వ్యక్తులు చూసినా గుర్తుపట్టనట్లుగా ఇల్లు మొత్తం చదరంగా కనిపిస్తుంది. ఈ విధంగా ఏర్పాటు చేసుకొన్న తరువాత ఇంటిలో నిల్వచేసుకున్న ఇప్పపువ్వును మరియు నల్లబెల్లంను (2 కిలోలు ఇప్పపువ్వు 1 కిలో నల్లబెల్లం) భూమిలో పాతిపెట్టిన బుంగీలో వేస్తారు. దానికి సరిపడ నీళ్ళు పోసి దానిలో పళ్ళు ఏమైన ఉంటే వేస్తారు. ఒకవేళ పళ్ళు లేకపోయినా తప్పనిసరిగా ఇప్పపువ్వు బెల్లం మాత్రం తప్పనిసరివేస్తారు. ఈ విధంగా వేసిన దానిలో కొంత తుమ్మచెక్కను కూడా తెచ్చి నలగదంచి సారాయి బుంగీలో వేస్తారు. ఈ తుమ్మచెక్కవలన సర్వరోగాలు పోతాయి అని వారి నమ్మకము. మరియు తుమ్మచెక్క వలన సారాయి చాలారోజులు నిల్వ ఉంటుంది అనేది వారి ప్రగాఢ విశ్వాసము. ఈ విధంగా సారాయి బుంగీకి మూతవేసి మట్టితో కప్పి ఉంచి 5 లేదా ఆరు (6) రోజుల వరకు నిల్వ ఉంచుతారు. ఈ విధంగా నిల్వ ఉన్నటువంటి దానిని చేతితో కలియబెట్టి బుంగీలోని ఇప్పపువ్వు బెల్లం మక్కిందా (నురగ) వచ్చిందా లేదా చూసి సారాయి తయారుచేయడానికి పూనుకుంటారు. మూడు పెద్దని రాళ్ళు చూసి త్రిభుజాకారంలో పేర్చి దానిపై కుండ వుంచుతారు. సారాయిని వండటానికి దానికి సరిపోయిన కర్రలను (కట్టెలను) సిద్ధంచేసుకొని కర్రలను త్రిభూజాకారంగా ఉన్న రాళ్ళపై ఉన్న కుండ క్రింద భాగాన కర్రలను అమర్చి నిప్పు (మంట) అగ్నిని రగిలిస్తారు. కుండలో మక్కినటువంటి 5 లేదా 6 రోజులు ఉన్నటువంటి నురగతో ఉన్న ఇప్పపువ్వుతో కూడిన బెల్లం నీటిని మొత్తం కుండలో పోసి, పొయ్యి (పోయి) పై వుడికిస్తారు.

కుండపై భాగము నీటి ఆవిరి ఎప్పుడైతే వస్తుందో దానిని గమనించి తొట్టి దానిపై అనగా కుండపై అమరుస్తారు. దానిపై తొట్టికి సరిపడ ఉన్నటువంటి చెక్కను అమరుస్తారు. ఆ చెక్క ఏదో ఒక చివరన మరియు మధ్యభాగము చిన్న గుంట తయారుచేసి ఉంచి చెక్కకు చివర ఒక రంధ్రము చేసి దానికి ఒక ప్లాస్టిక్ నైలాన్ గుండ్రని సన్నని పైపును తొడుగుతారు. ఈ విధంగా తయారుచేసినటువంటి పైభాగాన సర్వ గుంట గిన్నెను ఉంచి దానిలో చల్లని నీటిని పోసి ఉంచుతారు.

ఈ విధంగా కుండకు తొట్టిని తొట్టిభాగంపైన చెక్కను ఆ చెక్కపైన ఒక గుంటగిన్నె (సర్వ)ను అమర్చి, కుండకు తొట్టికి చెక్కభాగం మొత్తానికి పొడవాటి మట్టితో కూడిన బట్టను, ఈ బట్ట 1 లేదా 2 మీటర్ల పొడవు కలిగిన (గుడ్డ) బట్టను కుండకు ఎటువంటి లోపలి గాలి బయటికి బయటి గాలి లోపలికి రాకుండా ఎటువంటి సందు కనిపించకుండా కుండ భాగం నుండి మొదలుకొని గుంటగిన్నె (సర్వ) వరకు చుడతారు. కుండకు అతుకు వేస్తారు. బట్టకు నానబెట్టిన ఎర్రని మట్టిని మరొకమారు చేతితో పూస్తారు.

ఈ విధంగా సారాయి తయారీకి కుండ సిద్ధమౌతుంది. పొయ్యి క్రింద నిప్పును రగిలిసే కుండలోని ఉన్న ఇప్పపువ్వు బెల్లం ఉడికి ఆవిరి రూపంలో తొట్టి పైభాగాన ఉన్న చెక్క పలకలోకి నీరు చేరుతుంది. చెక్కకు ఉన్న రంధ్రము పైపుగుండా సారాయి ధారగా క్రిందికి పడుతుంది. దానిని సీసాలలో పడతారు. ఆ విధంగా (3) మూడు లేదా (4) నాలుగు సీసాల వరకు ఆవిరితో కూడిన నీటిని తీస్తారు. ఈ నీరే సారాయి. ఈ సారాయి ఐదు లేదా ఆరు లీటర్లు గల ప్లాస్టిక్ క్యాన్‌లో లేదా ఆవుతోలుతో తయారుచేసిన తిత్తులలో సారాయిని నిల్వచేస్తారు. మూడు లేదా నాలుగు సీసల శ్రేష్టమైన స్వచ్ఛమైన సారాయికి అదనంగా మూడు లేదా నాలుగు సీసాల శుభ్రమైన మంచినీటిని కలుపుతారు. ఈ విధంగా తయారుచేసిన సారాయిని ప్రతిరోజు చెంచులు క్రమం తప్పకుండా త్రాగుతారు.

## సారాయి త్రాగడం వలన జరిగే నష్టాలు :

సారాయి త్రాగడం వలన భారతదేశంలోని ప్రతి పౌరునికి నష్టమే జరుగుతుంది కాని దీని వలన ఎటువంటి లాభంలేదని ప్రతి వ్యక్తికి తెలుసును. ఇప్పుడు ప్రస్తుతం మద్యం త్రాగడం హానికరం అని టెలివిజన్‌లలో (టి.వి) మరియు సినిమా హాల్స్‌లో సినిమా ప్రారంభానికి ముందుగా, తెరమీద బొమ్మల తోపాటుగా స్క్రిప్ట్‌ల రూపంలో చూపిస్తున్నారు. కాని మానవుడు తప్పు అని తెలిసి కూడా మద్యం సేవించి మత్తుకులోనై కీచకులుగా అనేక అరాచకాలు సృష్టిస్తున్నారు. మానవ సమాజం

# అధ్యాయం-3

# చెంచుల ఆచార వ్యవహారాలు

చెంచుల ఆచార వ్యవహారాలు దృఢంగా ఉంటాయి. వారి పెద్దల నుండి సంక్రమించిన ఆచార వ్యవహారాలను ఒక తరం నుండి మరో తరానికి వారసత్వంగా అందిస్తారు. వారి పూర్వీకుల ఆచార వ్యవహారాలను వీరు గౌరవిస్తారు. క్రమం తప్పకుండా ఆచరిస్తారు. వారి సంస్కృతి, ఆచారవ్యవహారాల పట్ల అమితమైన విధేయతను కలిగి వుంటారు. వారి ఆచారాలకు విఘాతం కలిగితే సహించరు. ఎవరైన విఘాతం కలిగించేందుకు ప్రయత్నిస్తే వారిని ఉపేక్షించరు. దంపతుల మధ్య వివాదాలు వస్తే తీర్చే ప్రయత్నం చేస్తారు. లేదంటే అందరి పెద్దల సమక్షములో విడాకులు ఇప్పిస్తారు. విధవా పునర్వివాహాలు కూడా వీరి జాతికి సమ్మతమే, అన్నయ్య చనిపోయిన ఎడల అన్న భార్యను కుటుంబ పెద్దల అనుమతితో వివాహం చేసుకుంటారు. ఒక వేళ తమ్ముడు చనిపోయిన పిమ్మట తమ్ముని భార్యను కూడ వివాహం చేసుకుంటారు. వారి పిల్లలను తమ పిల్లలుగా భావిస్తారు.

## 3.1. చెంచుల కట్టుబాట్లు

1) చెంచుల ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు చాలా నియమబద్ధంగా కనిపిస్తాయి. తండ్రి సంపాదించిన ఆస్తి తన కుమారుడికే దక్కాలి. ఆడపిల్లకు ఆస్తిలో హక్కు లేదు. వివాహం అనంతరం తల్లిదండ్రులకు బిడ్డపై హక్కులేదు. తన భర్తకే హక్కు కలదు.

2) వారిలో తగాదా వస్తే పెద్ద మనుషుల ఆధ్వర్యంలో పంచాయితీ అందరి ఆమోదన మేరకు తీర్మానం చేస్తారు.

3) పెంటలలోని (గూడెం) చెంచుల పెద్దమనుషుల అడవిలోని ఈ ప్రాంతంలో పెంటలను ఏర్పాటు చేసుకొందాం అంటే ఆ నిర్ణయం మేరకు అందరు ఆమోదిస్తారు.

4) తల్లిదండ్రులు చూపిన సంబంధమే ఒప్పుకొని కుమారుడు కాని, కుమార్తె కాని వారి ఆదేశానుసారం వివాహం చేసుకోవాలి. కాదు అని ధిక్కరించినను వారికి గూడెం నుండి బహిష్కరణ లేదా ఎవరు మాట్లాడకుండా కులం నుండి బహిష్కరిస్తారు.

5) చెంచు కులంలో ఒకే గోత్రం ఉన్నవారు అన్నదమ్ములు పెదనాన్న, చిన్నాన్నలుగాను, ఒకే గోత్రం లేనివారు బావమరదులు, మామ, అల్లుడుగాను ; స్త్రీలు అయితే అక్కచెల్లెల్లు, పెద్దమ్మ, చిన్నమ్మలుగాను, ఒకే గోత్రం కాకపోతే వదినా, మరదళ్ళుగాను మసలుకుంటారు. ఒకే గోత్రం కులవారు గౌరవ మర్యాదలతో ఒకరిని ఒకరు గౌరవించుకుంటారు.

6) పెళ్ళి సంబంధాలు చూసుకున్నప్పుడు కూడా గోత్రాలు చూసుకొని వివాహం చేసుకుంటారు.

7) పురుషులు ఒకే స్త్రీని వివాహమాడాలి. ఆమెతో జీవితాంతం జీవించాలి.

8) పురుషులకు పరస్త్రీ వ్యామోహం వద్దు అక్రమ సంబంధం పెట్టుకోరాదు. ఒక వేళ ఉందని తెలిస్తే అందరు ఏకమై కొమ్ముకాసి పట్టుకొని నిర్బంధించి కఠినంగా అంబులతో (బాణాలు) చేతులకు, కాళ్ళకు గుచ్చుతారు. పురుషుడు కాని, స్త్రీ కాని అక్రమ సంబంధం ఉందంటే పంచాయితీ పెట్టి నిర్ణయించి చల్లని నీటితో తలస్నానం చేయించి, నిప్పుల కొలిమి పెద్దగా వేసి దాంట్లో తప్పుచేసిన వారిని నడిపిస్తారు. లేదా నిప్పుల కొలిమిలో గడ్డపార వేసి బాగా కాలిన తర్వాత చేతులతో దానిని పట్టుకోమని చెబుతారు. కాలితే తప్పు చేశావు అని కాలకపోతే తప్పు చేయలేదు అని మూఢవిశ్వాసాలకు పట్టం కడతారు. ఇది ఏమి పద్ధతి అని ఇతరులు ప్రశ్నిస్తూ మాయొక్క ఆచారము కట్టుబాట్లు అని ఆత్మవిశ్వాసంతో చెబుతారు.

9) చెంచులు అందరు ఏదైనా సమస్య వచ్చింది అంటే మూకుంబడిగా కలిసి నిర్ణయం తీసుకొని ఆ సమస్యను పరిష్కరిస్తారు. దీనికి కులపెద్దలు సంఘనాయకులుగా వ్యవహరిస్తారు. ఉదా :

 1) భార్యాభర్తల మధ్య కాటులాట (కొట్లాట)

 2) బంధువుల మధ్య గొడవలు

 3) వివాహ సంబంధాల మధ్య గొడవలు

 4) ఎవరైనా ఇతరులు దాడిచేసినప్పుడు

 5) చిరాస్థుల తగాదాలు వచ్చినప్పుడు

 6) కుటుంబ కలహాలు మొదలగున్నవి

ఎన్నో సమస్యలను చెంచు కులపెద్దలు పరిష్కరిస్తారు.

10) కులపెద్ద – పెద్దమనిషి లేదా కులపెద్ద ప్రతి పెంటకు ఒకరుంటారు.

పెంట (గ్రామ) పెద్ద వివిధ విషయాలలో సామరస్యాన్ని కాపాడే వ్యక్తి, కుటుంబజీవనంలో గానీ, గ్రామజీవనంలోగానీ తారతమ్యాలు ఏర్పడినప్పుడు వాటిని సర్ధి చెప్పి పెంటలో శాంతి వాతావరణాన్ని కాపాడతారు.

11) చెంచుకులంలో పుట్టిన స్త్రీ కాని, పురుషుడుకాని తప్పనిసరిగా విల్లు, బాణాలు చేతబూని వేటాడాలి. చెట్లు (వృక్షాలు) ఎక్కడం నేర్చుకోవాలి. కొండచెరియలు ఎక్కడం, తేనె సేకరణ కొరకు పొడగాటి త్రాడును కొండచరియపై భాగాన కట్టి క్రింది నుండి తాడు పట్టుకొని ప్రాకడం, జంతువులు దాడిచేసినప్పుడు ఏ విధంగా తనను తను రక్షించుకోవడం నేర్చుకోవాలి.

## 3.2. చెంచుల వివాహాపద్ధతులు

చెంచులు ముందుగా అమ్మాయికి అబ్బాయికి మనువు కుదిరింది అంటే, పెళ్ళికి ముందు వారు వేటకు ఉపయోగించు బాణాలకు (విల్లు) (అంబులకు) పూజచేసి, రెండు బాణాలను భూమి అలికి పాతిపెట్టి పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు భాసింగాలు బాణాలకు కట్టి చెంచు పూజారి (చెంచు దేవర) ముందుగా బాణాలకు వివాహం జరిపిస్తాడు. ఇది అనాదిగా వస్తున్న చెంచుల ఆచారంగా చెబుతారు.

తరువాత పెళ్ళికూతురు, పెళ్ళికొడుకుకు తలకు భాసింగాలు కట్టి వెండితో చేసి బంగారు నీరు తాపిన పుస్తెతో (లేదా) బంగారుతో చేసిన పుస్తెతో మద్దెల దరువు, తప్పెట దరువుల మధ్యన వివాహం చేస్తారు.

చెంచులు ఇరువురి గోత్రాలను (ఇంటిపేర్లు) తెలుసుకుంటారు. ఒకే గోత్రం అయినచో సంబంధము కలుపుకోరు. వేరు వేరు గోత్రాలు అయ్యి ఉండి వరసలు కుదుర్తే సంబంధము కుదుర్చుకుంటారు. కట్నకానుకలు లేవు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో కొందరు కట్నకానుకలు మాట్లాడుకుంటున్నారు.

పెండ్లి పిల్ల ఇంటి ముందే పెళ్ళి నిర్ణయం జరుగును. అచటనే వివాహము జరుగును. యువతిని పెళ్ళి కుదిరింది అంటే తలపై నెమలీక ధరిస్తారు. వితంతువులు కాకి ఈక ధరిస్తారు. ఈ యొక్క ఆచారము బ్రిటీష్ పరిపాలన కాలము నాటిది. ప్రస్తుతము ఈ ఆచారము లేదు.

పెళ్ళి కుదిరిన వెంటనే ముహూర్తం చెంచు గోత్రములోని పెద్దమనిషి (చెంచుదేవర) నిర్ణయిస్తాడు. అతడి చేతుల మీదనే పెళ్ళి జరుగుతుంది. చెంచు పెద్దమనిషే ఇచట పురోహితునిగా వ్యవహరించి అందరి సమక్షంలో వివాహం జరిపిస్తాడు. ఈ వివాహం ఉదయం 11 గంటల నుండి 12 గంటలలోపు జరుగుతుంది. రాత్రి సమయంలో వివాహం జరుపుకోరు. రాత్రి వివాహాన్ని వీరు కీడుగా భావిస్తారు.

ఇంటి ముందు (గుడిసె ముందు) నాలుగు గుంజల పందిరి లేదా ఆరు, తొమ్మిది గుంజల పందిరి వేస్తారు. పందిరిపై మోదుగాకు, లేదా కానుగాకు లేదా మర్రి ఆకు వేస్తారు. పెళ్ళిరోజున మామిడి ఆకు తోరణాలు పందిరి చుట్టు పందిరి లోపల, ఇంట్లో పూర్తిగా మామిడి ఆకులు సుతిలి (పురికొన) సహాయంతో కట్టి, పందిరికి, ఇంటిలో కడతారు. పందిరికి ముందుభాగంలోని డోర్నానికి ద్వార బంధనానికి కూడా మామిడి ఆకును కడతారు.

స్త్రీలు, అందరు, చిన్న ఆడపిల్లలకు సహితము తల్లులు కాళ్ళకు పారాణి (పసుపు) రుద్దుతారు. ఈ పసుపు హిందూ సాంప్రదాయంలో శుభసూచిక. ముఖానికి అడవి గంధము చెక్క నుండి గంధము తీసి రాసుకుంటారు.

ఇంటి ముందర ఈతాకులతో తయారుచేసిన పెళ్ళిపందిరిని లేదా కొబ్బరి ఆకు మండలను పందిరిగా అల్లి, ఆ పందిరిలో పెండ్లి పిల్లకు ఒక కొత్త పీట, పెళ్ళికొడుకుకు ఒక కొత్తపీట వేస్తారు. పెళ్ళిపీటలు కంటే ముందుగా బియ్యము (తెల్లని)తో పోల్‌వేసి ముగ్గువేసి దానిపై పీటలు వేస్తారు.

పెళ్ళికూతురు బట్టలు రెండు జతలు పెళ్ళికొడుకువారు, పెళ్ళి కొడుకు రెండు జతల బట్టలను పెళ్ళికూతురువారు, అదే ప్రకారంగా కాళ్ళచెప్పులను (కాళ్ళజోళ్ళు) తీసుకుంటారు. ఈ విధంగా తీసుకోవడం అనాదిగా వస్తున్న వంశాచారం మరియు ఇరువురు కుటుంబమువారు ఒకరిని ఒకరు అర్థంచేసుకొని సంతోషంగా పెళ్ళి జరిపించాలని చెంచు కులపెద్దల నమ్మకము.

పెళ్ళికూతురు పెళ్ళికొడుకు పెళ్ళిపీటలపై కూర్చున్న తరువాత బ్రాహ్మణ చెంచువారి తెలుగు యాసభాషలో మంత్రోచ్చారణతో వివాహం జరిపిస్తాడు. ఈ వేడుకను మిగతా చెంచువారు వారి వారి కుటుంబాలవారు, స్త్రీలు గుంపుగా క్రింద కూర్చుంటారు. పురుషులు నిలబడి వివాహాన్ని తిలకిస్తారు. వివాహం అయిన వెంటనే అందరు మద్యాన్ని (సారాయి) సేవించి గుంపులుగా గుండ్రంగా తిరుగుతూ డప్పు శబ్దం దరువులో నృత్యం చేస్తారు. చిన్నపిల్లలు భోజనాలు చేస్తారు. యువకులు, యువతులు మద్యాన్ని సేవించి నృత్యం చేస్తారు. ఒక్కొక్కమారు ఇరువురు గొడవలకు దిగుతారు. పెళ్ళివిందును

ఆరగించకుండా అలిగి అచటి నుండి నిష్క్రమిస్తారు. వివాహం అయిన కొత్త జంట కొత్త గుడిసెను ఏర్పాటుచేసుకొని జీవనం కొనసాగిస్తారు.

## 3.3. చెంచుల సంప్రదాయాలు

అడవిలో ఉన్నటువంటి చెంచు యువకులు, యువతులకు యుక్తవయసురాకముందే వివాహాలు జరిపిస్తారు వారి తల్లిదండ్రులు.

గ్రామాలలో జనసంచారంలో జీవనం గడుపుతున్న విద్యావంతులు మాత్రం ప్రభుత్వం నియమించిన వయసుకు లోబడి వివాహం చేసుకుంటున్నారు. మరి కొందరు చదువుకొని ఉన్నవారు కూడా ఒక్కొక్కమారు చిన్నవయసులలో ఉన్న పురుషునికి స్త్రీకి వివాహం జరిపిస్తున్నారు. తల్లిదండ్రులు మరియు కులపెద్దలు మద్యానికి (సారాయి)కి లొంగిపోయి ఈ విధంగా మూర్ఖత్వానికి వెళ్ళుచున్నారు.

కట్నకానుకలు వీరి కులములో లేదు. ఒకరికి ఒకరు ఇష్టపడితేచాలు వీరికి వివాహం చేస్తారు. బ్రిటీష్‌వారి పరిపాలనకాలంలో చెంచుకులంలో కన్యాశుల్కం వివాహాలు కూడా జరిగాయి అని వారి కులపెద్దలు చెబుతున్నారు. పెళ్ళికూతురికి (పుస్తే) మంగళసూత్రం, కాళ్ళమెట్టెలు పిల్లవాని వంక ఉన్న మేనమామ తీసుకవస్తాడు. ఈ సంప్రదాయం ఇప్పటికి చెంచులలో కొనసాగుచున్నది. పెళ్ళికి ముందు రోజు వీరి గుడిసెను శుభ్రము చేసి ఆవుపేడ లేదా గేదెపేడతో ఇల్లు మొత్తం అలుకుతారు. ఇదే వారికి పాలిష్ బండలరూపు. నిజముగా ఎవరైన అలికిన విధానము చూస్తే మీకే అర్థమవుతుంది.

పెళ్ళయిన తరువాత ఒక పెంట నుండి ఇంకొక పెంటకు పెళ్ళికొడుకు ఇంటికి మనువుగూడపోయే విధానము కూడ ఉన్నది. పెళ్ళిప్లిలను తమ ఇంటి నుండి అత్తవారింటికి తీసుక వేళ్ళేటప్పుడు కుటుంబపెద్దలు పెళ్ళికూతురును పట్టుకొని చిన్ననాటి నుండి పెళ్ళి అయిన గడియ వరకు జరిగిన సంఘటనలు జ్ఞాపకం చేసుకొని రోధిస్తూ డప్పుల దరువులో సారాయి సేవించి నృత్యం చేస్తూ పెళ్ళికూతురును సాగనంపుతారు. అచట ఏవిధంగా నడుచుకోవాలో మిగతా చెంచు స్త్రీలు పెళ్ళికూతురికి వివరించి అత్తవారింటికి సాగనంపుతారు. ఆ యువతి ఇక చావైనా బ్రతుకైనా భర్త చెంతనే జీవిస్తుంది.

రాత్రి సమయంలో విద్యుత్ (కరెంటు వెలుగు) లేనందున చెంచులు పగటివేళల్లో వివాహం చేసుకుంటారు.

వివాహం అయిన వెంటనే భోజన కార్యక్రమాలు (విందు) తెల్లని అన్నం. అదృష్టం బాగుండి వేటాడితే ఏదైన అడవి జంతువు కూర, లేదంటే పప్పు, వంకాయ కూరలు చేస్తారు. అరుదుగా బగారా (బిర్యాని) అన్నం చేసి పెడతారు. ఈ పెళ్ళికి అయ్యే ఖర్చును పెళ్ళికూతురువాళ్ళు ఒక్కభాగము, పెళ్ళి కుమారులవారు రెండు భాగాలు ఖర్చుచేయాలి అని కులపెద్దలు నిర్ణయిస్తారు. ఈ విధంగా చెంచుల వివాహమహోత్సవము జరుగుతున్నది. గ్రామాలలో ఉన్న చెంచులు వివాహాలు, సమాజంలో జరిగే ప్రకారంగా చేసుకుంటారు. ఈ వివాహాలు వారి వారి ఆర్థిక స్థోమతనుబట్టి వివాహం జరుపుకుంటారు. చెంచులు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొందరు యుక్తవయసురాకముందే వివాహం చేస్తున్నారు. ఇది అమానుషం, దారుణంగా పరిగణించవచ్చును.

చెంచులలోని కొన్ని తెగల (గోత్రాల) సభ్యులు మాత్రం వధువును తమ తల్లికి చెందిన తెగ నుంచే వివాహంచేసుకుంటారు. తల్లి సోదరుని కూతురుకు ప్రాముఖ్యం ఇస్తారు. ఈ పద్ధతి ఎంతగా వ్యాపించింది అంటే చెంచువారి భాషలో మేనమామనకు, అసలు మామకు ఒక్కటే పదం ఉన్నది. వివాహం పెద్దలే నిర్ణయించినప్పటికీ వధూవరుల ఇష్టాయిష్టాలను ముందుగా తెలుసుకుంటారు. వివాహ విషయంలో తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా చెప్పే స్వేచ్ఛ వధువుకు ఉంది.

చెంచులు తమ మహిళలపట్ల ఎంతో ఉదారంగా వ్యవహరిస్తారు. చెంచు యువతులు పంజరంలో పక్షులుకారు. తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే అవకాశం ఉన్న తెగలు బాలురతో బాలికలు స్వేచ్ఛగా ఆటపాటలతో గడుపుతారు. యువతీ యువకులు తమ భాగస్వామిని ఎంపిక చేసుకునే అవకాశం ఉన్న తెగలు బాలురతో బాలికలు స్వేచ్ఛగా ఆటపాటలతో గడుపుతారు. యువతీ యువకులు తమ భాగస్వామిని ఎంపిక చేసుకునే ముందు ప్రేమించుకోవడం తరచుగా జరుగుతూనే ఉంటుంది. ముఖ్యంగా పండుగల సమయంలో అందరూ ఆనందంతో తలమునకలై ఉన్నప్పుడు భాగస్వాముల ఎంపిక ఎక్కువగా జరుగుతుంది. వీరిలో ప్రేమకలాపాలు బహిరంగంగా జరుగవు. పెద్దలు సుముఖంగా ఉండరు. కాబట్టి ఈ వ్యవహారాలు సాధారణంగా చాటుమాటుగా జరుగుతుంటాయి. ఈ చాటుమాటు ప్రేమలు ఒక్కొసారి శారీరక సంబంధాల వరకు సాగవచ్చు. సాధారణంగా వరుని వైపువారు పెళ్ళిళ్ళ విషయంలో చొరవ ప్రదర్శిస్తారు. వివాహం నిశ్చయం కాగానే వధువుకు చీర, జాకెట్టు, మెడలో పూలదండ, అత్తగారికి జాకెట్టు బహుకరించవలసిన బాధ్యత వరునిపై ఉంటుంది.

వివాహం అయిన తరువాత, విందు భోజనం ఏర్పాటు వరుని కుటుంబ బాధ్యత ఆర్థిక భారం ఎక్కువగా కనిపిస్తుంది. చెంచులలో వైవాహిక బంధం అతి తేలికగా తెంపేసుకుంటారు. దీనివల్ల దంపతుల మధ్య అనేక వత్తిళ్ళకు గురౌతుంటారు. విడాకులు అతి సులువు.

తనకు ఇష్టం వచ్చిన వానితో జీవించే హక్కు చెంచు మహిళలకు ఉంది. తనకు సరిపడని భార్యను అత్తవారింటికి తిరిగి పంపించే హక్కు మగవారికి సంప్రదాయంగా వస్తున్నది. భార్య వివాహబంధాన్ని రద్దుచేసుకుంటే వివాహ సమయంలో తనకైన ఖర్చు అంతా తిరిగి చెల్లించాల్సిందిగా అడిగే హక్కు భర్తకు ఉంది.

విడాకులు తీసుకున్న భార్య తన భర్త బతికి ఉండగా మళ్ళీ వివాహం చేసుకోవడానికి సంప్రదాయంగా అంగీకరించరు. అయితే పెళ్ళి లేకుండా తనకు ఇష్టం వచ్చిన వ్యక్తితో జీవించే స్వేచ్ఛ ఆమెకు ఉంది. చెంచులలో బహుభార్యాత్వం నిషిద్ధం కాకపోయినా చెంచులలో ఎక్కువగా ఏకపత్నీత్వ పద్ధతి అమలులో ఉంది.

## 3.4. చెంచుల పండుగలు – పద్ధతులు

1) సంక్రాంతి (మకర సంక్రాంతి)
2) శివరాత్రి (మహాశివరాత్రి)
3) ఉగాది (తెలుగు సంవత్సరము)
4) వినాయకచవితి
5) నాగపంచమి
6) దీపావళి
7) చెంచు బాలలపండుగలు
8) దసరా పండుగ

## 20) తేనె

తేనెను ఇంగ్లీష్‌లో 'హనీ' అని అంటారు. తేనెటీగలు వివిధ రకాల పుష్పాల మకరందాన్ని గ్రహించి తేనెను విసర్జిస్తాయి. కాబట్టి ఈ తేనెలో వివిధ రకాల ఔషధ గుణములు ఉంటాయి. దీనిని సర్వరోగనివారిణిగా పిలుస్తారు. తేనెను చిన్నపిల్లలకు ఎక్కువగా నాకిస్తారు. నాలుకపై ఉన్న రుచి కనికల ద్వారా ఎక్కువ తియ్యదనము రావడంతో పిల్లలు ఇష్టంగా తేనెను స్వీకరిస్తారు. పెద్దలు కూడా తేనెను ఇష్టంగా సేవిస్తారు. ఇది శరీరంలో ఉండే అన్ని రోగాలను దహించి వేస్తుంది.

### వైద్యం :

చెంచు పెంటల్లో వైద్యం అందక ఎందరో మరణాలపాలవుతున్నారు. అనేక రోగాలకు వైద్యం చేసేవారు కరువయ్యారు. ప్రభుత్వ గిరిజన చెంచు ప్రాంతాలలో అనేక ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయి.

## 3.6. చెంచుల విశ్వాసాలు

వీరు తమ ఇంటిదేవతలైన గారెల మైసమ్మ, మల్లెలమ్మ, ఈదమ్మ, పోలేరమ్మలకు మరియు భ్రమరాంబలకు భక్తితో కొలుస్తారు.

బిడ్డలకు జ్వరము, మలేరియా, టైఫాయిడ్, చికన్‌గున్యాలాంటివి వచ్చినప్పుడు వైద్యుణ్ణి సంప్రదించకుండా అడవిలో ఉండే చెట్ల రసాలను, మూలికల వైద్యం చేస్తారు. జ్వరము తగ్గపోయేసరికి ఏదో దయ్యం పట్టింది అనే భ్రమలోకి వెళ్తారు. మూఢవిశ్వాసానికి గురౌతారు. మన ఇంటి దేవతలకు మొక్కితే ఆ తల్లినే ఈ జ్వరం పోగొడుతుంది అని చెంచుల విశ్వాసము. అమ్మతల్లి, (ఆటలమ్మ) అనే చర్మ వ్యాధి రోగాలు వచ్చినప్పుడు కూడా ఇంటి దేవతలను మొక్కితే ఆ వ్యాధులు పోతాయి అనేది చెంచుల నమ్మకం. ఈ ఆటలమ్మ ఎక్కువగా శుచిశుభ్రత లేనందువలన వస్తుంది. ఇది ఎక్కువగా చిన్న పిల్లలకు ప్రబలే వ్యాధి. ఆటలమ్మ జ్వరము వచ్చినప్పుడు చెంచు మహిళలు ఒక సీసా కల్లు తీసుకవచ్చి ఇంటి కడపకు చేతితో కల్లు తీసుకొని చల్లుతారు. చల్లిన తరువాత కొద్దిగా నోట్లో పోసుకొని త్రాగి ఊస్తారు. ఈ విధంగా చేసిన తరువాత ఆ కల్లును వ్యాధి సోకిన పిల్లలపై చల్లుతారు. వ్యాధి సోకిన పిల్లలను కదలకుండా చాపపై పడుకోబెట్టి వేపాకును మెత్తగా రాయితో నలగ దంచి, శరీరానికి పూస్తారు. ఈ విధంగా వారం రోజులు చేస్తారు. ఇంటి కడప ముందుభాగంలో వేపమండలు వేస్తారు. ఇది మూఢవిశ్వాసమే కావచ్చును కాని సైన్సుపరంగా వేపాకు మంచి ఆయుర్వేదమందు సర్వరోగ నివారిణి. ఇది చెంచులకు తెలియదు కాని వారి పెద్దల ఆచరించిన విధానము వీరు అనుసరిస్తున్నారు.

రోగికి ఈ విధంగా చేయడం ద్వారా చర్మవ్యాధులు పోతాయి అనేది చెంచుల విశ్వాసం, ఇది నిజం.

చెంచు పిల్లలకు, పెద్దలకు, యువకులకు, జ్వరాలు వచ్చినప్పుడు తక్కువకాని పరిస్థితులలో వారి ఇంటి దేవుళ్ళు వారికి ఆవహించారు అని వారికి శాంతి చేయాలి అని యాటపోతులను (మేక మగది) గొర్రె పొటేల్‌ను బలి ఇస్తారు. ఏ విధంగా బలి ఇస్తారో ఈ క్రింద చదవండి, జ్వరాలు తక్కువ కాలేదు అని దేవతలకు నైవేద్యం పండగలప్పుడు పెట్టలేదని అందుకే దేవత కోప్పడ్డదని ఆత్మలో అనుకొని, మేకనో, గొర్రెనో మూఢనమ్మకాల నెపంతో వాటికి తలంటు స్నానం చేయించి, దేవత ముందు నిలబెడతారు. ఆ దేవత రూపు ఎలా ఉంటుందో చూడు. ఒక రాతి పలకను తెచ్చి నీటితో శు భ్రంగా కడిగి ఆ పలకకు, పసుపురుద్ధి, పలకపైభాగాన కుంకుమబొట్టు పెట్టి, భూమిని పలక సరిపోయే వెడల్పులో త్రవ్వి పలకను నాటుతారు. నాటిన పలక కొంతస్థలము వరకు మన ఇల్లు గుడిసెలో పేడతో అలికినట్లుగా, అలుకుతారు. ఈ విధంగా అలికిన ప్రదేశం వరకు అడవి తంగేడు పూత కలిగిన చెట్ల కొమ్మలను నరికి తీసుకవచ్చి చిన్నగా పందిరివేసి, ఆ పందిరి క్రింది ముగ్గువేస్తారు. గారెల మైసమ్మ అనో లేదా ఈదమ్మ అనో, పోలేరమ్మ అనో వారి యొక్క ఇంటి దేవతలని చెప్పి, మేక లేదా గొర్రెను దేవత ముందు నిలపెడతారు. మేక లేదా గొర్రె తమ శరీరాన్ని ఊపిందంటే చాలు దేవతకు ఇష్టము. దీనిని బలి ఇవ్వాలని, దేవతకు బలి ఇస్తే జ్వరము వచ్చిన వ్యక్తికి తగ్గుతుందని వీరి మూఢవిశ్వాసము. మేక లేదా గొర్రె, తమ తలను శరీరాన్ని ఊపిందంటే (జల్దర) పట్టిందని దేవత మేక లేదా గొర్రె శరీరంపైకి వచ్చిందని దేవత శాంతించమని ఇక మా అబ్బాయి లేదా అమ్మాయి (రోగి) శరీరము మీదికి (పై మీదికి) రాకు అని అపనమ్మకంతో జంతువును గొడ్డలితో లేదా పెద్ద పదునైన కత్తితో మెడను కోస్తారు. జంతువు చనిపోయిన తరువాత ఒక గిన్నెలో రక్తము పట్టి ఆ జంతువు గుండె, కాలేయము రక్తంలోవేసి కారము, ఉప్పువేసి వండి దేవతకు నైవేద్యము పెట్టి అమ్మా మేము ఏమైనా తప్పులు చేసి ఉంటే మన్నించండి. మాకు ఎటువంటి రోగాలు రాకుండా చూడు తల్లి అని చెంచులు ప్రార్థిస్తారు. ఈ విధంగా చేసిన తరువాత మేక లేదా గొర్రె యొక్క శరీరము తోలును తీసివేసి, మాంసాన్ని గొడ్డలితో, చాకు, కత్తిని ఉపయోగించి ముక్కలు ముక్కలు చేసి, ఎన్ని చెంచు ఇళ్ళు ఉన్నాయో లెక్కించుకొని అందరికి సమానంగా కుప్పలు వేసి అందరి కులస్తులను వారి కులపెద్ద పిలిచి కూర (మాంసం) కుప్పను ఎత్తిస్తాడు. చెంచులు వారి వారి ఇళ్ళల్లోకి తీసుకవెళ్ళి కూడ వండుకొని అన్నంలో భుజిస్తారు. ఈ విధంగా తినడం ద్వారా అమ్మతల్లి, దేవత శాంతించింది. ఎవరి ఇళ్ళల్లోని వారికి ఇక రోగాలు రావు అనేది వారి ప్రగాఢ విశ్వాసము.

చెంచులకు అన్నం తిని అరగనప్పుడు, తినే సమయంలో ఎవరో చూశారు, వారివి దిష్టి కళ్ళు, అందుకే నాకు కడుపు ఉబ్బింది. దిష్టి తీసుకోవాలి అని వాళ్ళలో పెద్ద ముసలివాళ్ళ ఇంటి దగ్గరకు వెళ్ళి నాకు దిష్టి తగిలింది, దిష్టి తియ్యి అని ప్రాధేయపడతారు. పెద్ద ముసలావిడి ఇంట్లోకి వెళ్ళి ఎడమ చేతితో చిటికెడు ఉప్పు తీసుకురా అని చెప్పి నేలపై కూర్చుంటుంది. ఉప్పు తెచ్చిన స్త్రీని కూర్చో అని చెప్పి, ఎడమచేతిలోని తమ చీరకొంగులో తీసుకొని నోటిలో ఏవో మంత్రాలు చదువుతూ ఆపలింపులు తీస్తుంది. నీకు చాలా దిష్టి తగిలింది ఇక పోతదిలే అని చెప్పి ఉప్పును ఎడమచేతితో దిష్టి తగిలిన స్త్రీకి లేదా పురుషునికి ముందు, వెనక శరీరభాగాలను చేతితో తగిలిస్తూ, తు, త్తు అని ఉమ్ము ఊస్తు ఇక దిష్టిపోతుందిలే ఇక ఇంటికి పోయి పెయ్యి (అగ్ని) లో కొంచెం బాటలో (బజార్) కొంచెం వెయ్యి అని చెబుతుంది. ఈ విధంగా చేయడం ద్వారా దిష్టి తగిన వ్యక్తికి కాని స్త్రీకి కాని పిల్లవాడికి కాని దిష్టి పోయిందిలే అనేది వారి మూఢనమ్మకంగా చెప్పవచ్చును.

దిష్టిని ఇంకో రకంగా కూడా తీస్తారు చెంచులు. ఇంట్లోని ఒక సర్వలో కొద్ది నీటిని తీసుకొని మసిబట్టను కాల్చిన వెంటనే సర్వను బోర్లిస్తారు. మసిబట్ట కాలకపోగా నీరు పీల్చుకుంటుంది. ఈ విధంగా శరీరంలోని దిష్టిని కూడా ఈ మసిబట్ట పీల్చుకున్నట్లుగా భావిస్తారు. ఈ విధంగా చేసేటప్పుడు కూడా ఏదో మంత్రాలు మనసులో చదువుతారు.

చెంచులు మూఢవిశ్వాసాలతో చిన్న వయసులోనే కొందరు తమ కూతుళ్ళకు నడి వయసు వచ్చిన వారికి వివాహం చేస్తున్నారు. దీని వలన జరిగే అనర్థాలు వారికి తెలియదు. ఎందుకంటే చాలా వరకు వీరిలో అక్షరజ్ఞానం లోపించడం.

చెంచులు పాత ఆచారాలను వదలివేయాలి. చిన్నదైన గోచిబట్ట మొలకు మొలతాడుకు బిగించుకుంటే సరిపోతుంది. ఇది మా కులాచారం, మా తాతలు తండ్రులు పాటిస్తున్నారు. ఇప్పుడు మేము పాటిస్తూ శరీరంపై బట్ట లేకుండా తిరుగుతాము లేదా అంగి బట్ట తొడుక్కొని తిరుగుతాము లేదా కాళ్ళకు, లాగు బట్ట శరీరానికి అంగి బట్ట వేసుకొని అడవిలో తిరుగుతాము. మమ్ములను ఎవరు చూస్తున్నారు. అడవిలో జంతువులకు బట్ట ఉందా అనే మూఢవిశ్వాసానికి వెళ్తున్నారు. ఇప్పుడు ఉన్న సమాజంలో ప్రభుత్వము మీ పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పిస్తుంది. అక్షరజ్ఞానం వచ్చింది, కొందరు ఉద్యోగాలు చేస్తున్నారు. కాబట్టి మీరు ఈ సభ్యసమాజంలో మట్టిలోని మాణిక్యాలుగా, దివిటీలుగా వెలుగొందాలి. ఈ పాతనాగరికతను విడిచిపెట్టాలి. మీ జాతిని మీరు అభివృద్ధిచేసుకోవాలి. ఈ

# అధ్యాయం-4
# చెంచుల గేయ సాహిత్యం

## 4.1 చెంచుల వినోదం - పరికరాలు

చెంచుల వినోధాలలో ముఖ్యమైనది శ్రవణానందాన్ని కలుగచేసేది. వారిని మార్గదర్శకులుగా ముందుకు నడిపేది. విశేషణకారి, విషయచూచి, విజ్ఞాననిధి, చెంచుల అభివృద్ధికారి రేడియో అని చెప్పవచ్చును. చెంచులు ఆర్థికంగా స్థోమతలేనివారు కాబట్టి వారి వినోదకారిగా (1) రేడియో (2) టేప్ రికార్డర్. ఇప్పుడు ప్రస్తుతకాలంలో తక్కువ రేటుకు వచ్చే సెల్‌ఫోన్‌లు వీరి వినోదపరికరాలుగా వాడుతున్నారు.

### రేడియో :

చెంచులు అడవిలో దొరికే వనరులను సమీప గ్రామంలోని జి.సి.సి. వారికి విక్రయించి, డబ్బులు తీసుకొని సమీప మండలానికి వెళ్ళి రేడియోను కొంటారు. ఈ రేడియోను రూ.300/- నుండి రూ.400/- (మూడు వందల రూపాయల నుండి నాలుగు వందల రూపాయల) లోపు కొంటారు. ఈ రేడియో మంచి నాణ్యమైనది, కంపెనీ ఏది అనేది వారు గ్రహించరు. ఏదైతేనేం మాకు రోజు; వార్తలు పాటలు వచ్చేటట్లు ఉంటే చాలు అనుకుంటారు. రేడియోలను, సెల్లులకు మరియు కరెంట్‌కు వచ్చే విధంగా కొంటారు. ఈ విధానాన్ని టు ఇన్‌వన్ అంటారు. ఇది ఎలాగంటే ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అనే సామెతను గుర్తుచేస్తుంది. అడవిలో విద్యుత్ సౌకర్యము లేనందువలన రేడియోలు ఎక్కువశాతంగా సెల్స్ వేస్తే నడిచే (ప్రారంభమయ్యే) రేడియోలను కొంటారు. ఈ రేడియోను వీరు ఉదయం (6) ఆరుగంటల నుండి (8) ఎనిమిది గంటల వరకు రేడియోలో ఏ సమాచారం వచ్చినా వింటారు. తరువాత వారి వారి పనులలో లీనమై సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చిన తరువాత రేడియో పెడతారు. మరికొందరు చెంచులు ఉదయం నుండి సాయంత్రము వరకు రేడియో వింటారు. వీరు పనులకు వెళ్ళినా కాని రేడియోను వెంట తీసుకొని వెళ్తారు. ఈ విధంగా చెంచులకు ప్రధాన వినోదకారిగా రేడియో ఉపయోగపడుతుంది. వీరు ఎక్కువగా చలన చిత్రానికి సంబంధించిన పాటలను, జానపదగేయాలను వింటారు. అప్పుడప్పుడు వార్తలను, వ్యవసాయ విదానాలను వింటారు. ఇప్పుడు

ప్రస్తుత కాలములో పోడు వ్యవసాయం మానుకొని అధునాతనంగా ఆధునిక పరికరాలతో వ్యవసాయం చేస్తున్నారు. ఈ రేడియో చలవ వలన.

## టేప్‌రికార్డర్ :

చెంచులకు రెండోవ వినోద సాధనము టేప్‌రికార్డర్. చెంచులు టేప్‌రికార్డర్‌లో సినిమా పాటల క్యాసెట్‌లు వేసుకొని వింటారు. చెంచుల చేతిలో డబ్బు ఉంటే చాలు వినోదానికి ఖర్చు చేస్తారు. అది మొదటి ప్రాధాన్యత మద్యపానానికి, రెండోది టేప్‌రికార్డర్ అని చెప్పవచ్చు. ఈ సినిపాటలలో విప్లవ పాటలైన సిని రచయిత, నటుడు ఆర్.నారాయణ మూర్తి పాటలకు ప్రాధాన్యతనిస్తారు. పాటల క్యాసెట్‌ను వేసుకొని మద్యం సేవించి నృత్యం చేస్తారు. ఈ టేప్‌రికార్డర్ రెండు విధాల ఉపయోగపడుతుంది. బ్యాటరీ సెల్స్ వేసిన ప్రారంభం అవుతుంది, విద్యుత్ కనెక్షన్ వలన కూడా టేప్‌రికార్డర్ వస్తుంది. కాని చెంచులు విద్యుత్ సౌకర్యం లేనందు వలన (3) మూడు బ్యాటరీల టేప్‌రికార్డర్ కాని (5) బ్యాటరీ సెల్స్ రికార్డర్‌ను కాని కొంటారు. వీరు ఈ టేప్‌రికార్డర్‌ను (300) మూడు వందల నుండి (800) ఎనిమిది వందల రూపాయలలోపు కొంటారు. వీరు ఎక్కడికి వెళ్ళినా టేప్‌రికార్డర్‌ను తీసుకొని వెళతారు. అది చెడిపోయేంతవరకు వారి వెంటే ఉంచుకొంటారు. చెంచులు చేతిలో డబ్బు ఉంటే చాలు సమీప గ్రామం వెళ్ళి మద్యం సేవించి ఇంటికి వచ్చి టేప్‌రికార్డర్ మొరాయించినా, నేలకేసో లేక బండకేసో కొట్టి బద్దలు చేస్తారు. ఈ ప్రస్తుతకాలంలో టేప్‌రికార్డర్‌లకు ప్రాధాన్యత కరువైంది. అధునాతనంగా సిడి ప్లేయర్‌లు, వి.సి.డిలు వచ్చాయి. టెక్నికల్‌పరంగా వారికి వీటిమీద అవగాహన లేక వాడటం లేదు ఇది విద్యుత్‌తో నడవడం మూలాన అడవిలో విద్యుత్ సౌకర్యంలేని కారణంగా చెంచులు దీనిని ఇష్టపడటం లేదు. గ్రామాలలోని చెంచులు వీటిని ఉపయోగిస్తున్నారు. ఇదియేకాక టెలివిజన్‌లు (టి.విలు), మరియు సెల్‌ఫోన్స్ కూడా ఉపయోగిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో చెంచులకు ప్రభుత్వంవారు వివిధ సంస్థల వారు వినోదం కొరకు టెలివిజన్‌లను (టి.వి) మరియు వి.సి.డి, డి.వి.డిలను ఇస్తున్నారు. చెంచుల ఆరోగ్యరీత్యా ఏదైన ప్రమాదం జరిగినా సమాచారం తెలియదానికి, ఆరోగ్యశాఖ వారి ఫోన్‌నెంబర్లు, పోలీస్‌శాఖవారి ఫోన్‌నెంబర్‌లు, అగ్నిమాపకదళంవారి ఫోన్‌నెంబర్లను మరియు ఇతర ప్రభుత్వ అధికారుల ఫోన్‌నెంబర్లతో సహచెంచులకు ఫోన్‌లను ఇస్తున్నారు. ఐ.టి.డి.ఏ సంస్థ వారు వీరికే కాక, చెంచుల పెంటలకుపోయే ఆరోగ్యశాఖ నర్సులకు కూడా ఐ.టి.డి.ఏ. ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్‌వారు (సంస్థ) ఫోన్‌లను ప్రదానం చేస్తున్నారు.

---

గ్రామాలలో ఉన్న చెంచులు, ఉద్యోగాలలో స్థిరపడ్డవారు వారి ఇళ్ళలో టెలివిజన్‌లు, డి.వి.డిలు, వి.సి.డిలు వినోదానికి ఉపయోగిస్తున్నారు. ఇదియేకాక సెల్‌ఫోన్ మెమోరీ కార్డులలో అనేక విడియో సినిమాలు, పాటలు, జోక్స్‌లు చూస్తున్నారు, వింటున్నారు. ఈ విధంగా ఉన్నటువంటివారి ఇళ్ళు, వేషభాషలు కూడా మారి ఈ నాగరికతలో కలిసిపోయారు.

## 4.2 చెంచుల తప్పెట - ఉపయోగం - తయారీ

చెంచులు తప్పెటను వారి నృత్యాలకు ఉపయోగిస్తారు. ఈ తప్పెట దరువులో తన్మయం చెంది నృత్యం చేస్తారు. తప్పెట శబ్దంతో శుభకార్యాలు చేస్తారు.

1) కొత్త గుడిసె కట్టుకొని ఇంట్లోకి ప్రవేశించినప్పుడు

2) పండుగలప్పుడు తప్పెట మ్రోగిస్తారు. మ్రోగిస్తూ పాటలు పాడుతూ, నృత్యం చేస్తారు.

3) చెంచుల పెళ్ళిళ్ళలో కూడా ముఖ్యపాత్ర వహిస్తుంది తప్పెట. వీరి పెళ్ళి శుభకార్యములో తప్పెటలోనే రకరకాల శబ్దాలతో తప్పెట కళాకారులు చెంచులు కొడుతూ వుంటే, పురుషులు, స్త్రీలు వృత్తాకారంలో తిరుగుతూ నృత్యం చేస్తారు.

4) ముఖ్యంగా అడవి జంతువుల వేషధారణలో చెంచు కళాకారులు నృత్యం చేస్తూ వుంటే తప్పెట దరువు మ్రోగిస్తారు.

5) చెంచుల తప్పెట దరువుకు దేవుండ్లు సహితం నాట్యం చేశారు అంటారు చెంచులు.

6) చెంచుల ఇంటి దేవరలు దేవుళ్ళ పూజలప్పుడు, దేవుణ్ణి ఊరేగించినప్పుడు తప్పెట మ్రోగిస్తారు.

7) చెంచులు మరణ, దహన సంస్కారాలలో కూడా తప్పెట శబ్దం చేస్తారు.

### తయారీ :

ఈ తప్పెట తయారును చనిపోయిన ఆవు లేదా బర్రె, లేదా మేక తోలును ఉప్పుతో ముందుగా ఈ తోలును శుభ్రపరచి ఎండలో ఆరపెడతారు. తోలు తడిలేకుండా ఒట్టిగా ఆరిన తరువాత, తుమ్మ చెక్కలతో, లేక చింతచెక్కలతో, దిరిశన చెక్క లేదా దేవదారి చెక్కలను గుండ్రంగా వృత్తాకారంగా ఒకదాని ప్రక్కల ఒకటి అమర్చి గట్టిగా తోళ్ళ తాళ్ళతో లేదా సీలలతో (మొల) గట్టిగా చెక్కకు చెక్కకు లింకు సంబంధం కలుపుతూ గుండ్రంగా తయారుచేస్తారు. ఈ గుండ్రంగా ఉన్న దానిని కుదురు

అంటారు. ఈ కుదురుకు ఎండిన తోలును బిగిస్తారు. ఈ విధంగా తప్పెట తయారుచేస్తారు. ఇది ఎక్కువగా వర్షాకాలంలో, చలికాలంలో తప్పెట, తోలు తేమను గ్రహించడం ద్వారా కర్రలతో శబ్దము చేస్తే శబ్దము కాదు కాబట్టి చెంచులు పెద్ద పెద్ద కర్రలను వేసి మంటపెడతారు. ఈ విధానాన్ని సెగడ్ల మంట అంటారు. మంట వేడిలో తప్పెట్లను సెగచూపించి ఎడమచేతిలో తప్పెటను తమ యదకు ఆనించి ఎడమచేతిలో చిన్నని వెదురు పుల్లదబ్బను, కుడిచేతిలో గుండ్రంగా మొనచెక్కిన చేతికి సరిపోయే వెదురు కర్రకాని, చింతకర్ర లేదా తుమ్మ కర్రతో తప్పెటను మ్రోగిస్తారు. తప్పెటకు రెండు వైపుల తోలుతో తయారుచేసిన తాడును కట్టి మెడకు తగిలించుకొని తప్పెటను మ్రోగిస్తారు. ఈ తప్పెట పాటలకు, నృత్యాలకు ఉపయోగిస్తారు.

## 4.3 చెంచుల డప్పు - ఉపయోగం - తయారీ

చెంచులు డప్పును వారి పండగలప్పుడు, పెళ్ళిళ్ళ సమయంలో, ఇంటి దేవుళ్ళ పూజల సమయంలో, చెంచుల సాంస్కృతిక కార్యకలాపాలప్పుడు, చెంచుల నృత్యాలు చేసే సమయముప్పుడు, కొత్త ఇళ్ళలోకి (గృహప్రవేశం) చేసేటప్పుడు, మరణదహన సంస్కారాలప్పుడు, అడవి జంతువులను వారి గుడిసెల సమీపం రాకుండా ఉండటానికి, డప్పు శబ్దం చేస్తూ కేరింతలు పెడతారు. పైన తెలియజేసిన విషయాలకు ఈ డప్పును వినియోగిస్తారు.

ఈ డప్పును చెంచులు తప్పెట మాదిరిగానే ఉపయోగిస్తున్నారు. తప్పెటను జంతువుల తోలుతో తయారుచేస్తే, డప్పును మందమైన ప్లాస్టిక్‌తో, చుట్టూర ఇనుప స్క్రూలను బిగించి డప్పు తయారుచేస్తారు. చెంచులు ఈ డప్పులను తయారుచేయరు. వీటిని జిల్లాస్థాయిలో లేదా పట్టణస్థాయిలో ఉన్న పెళ్ళిళ్ళ బ్యాన్‌కు సంబంధించిన షాపులలో కొంటారు.

## 4.4 చెంచుల మద్దెల దరువు - ఉపయోగం - తయారీ

మద్దెలను కూడా చెంచులు గేయాలలో మరియు నృత్యాలకు ఉపయోగిస్తారు. దైవకార్యాలలో దేవుణ్ణి సేవించుటకు ముఖ్యంగా ఈ మద్దెలను ఉపయోగిస్తున్నారు. కులపెద్దలు అందరు దేవుని కార్యము ఉందనగా సమావేశము అయ్యి, సాయంత్రము సంధ్యవేళలలో వారి ఇష్టదైవాలను స్మరిస్తూ, భక్తి శ్రద్ధలతో మద్దెల దరువు మ్రోగిస్తారు. దీనికి తాళం సరిగా (జతగా) పలికిస్తారు. తమ ఇలవేల్పులైన శివయ్య భ్రమరాంబ, గారెల మైసమ్మ, ఈదమ్మ, వీరభద్రునిపై ఎక్కువగా గానాలు ఆలపిస్తారు. ఈ గానానికి తగ్గట్టుగా మద్దెల దరువు మ్రోగిస్తారు. మరణ సంస్కారాలలో కూడా రాత్రివేళ శవం

ఉందంటే అక్కడే కులస్తులు, పెద్దలు కూర్చొని, అతనిని (శవం) స్మరిస్తూ, పాటలు పాడుతూ, చెంచులక్ష్మి జీవితగాథను మరియు శివయ్య జీవిత చరిత్రను కథగా చెప్పుడూ మద్దెల దరువు మ్రోగిస్తూ ఉంటే, మిగిలిన కులస్తులు ఆ రాత్రి మొత్తం మేల్కొని కథలను చెప్పే చెంచు దేవరల పలుకులు వింటూ, చనిపోయిన కుటుంబాన్ని ఒదారుస్తూ అచటనే రాత్రి మొత్తం మేల్కొని ఉంటారు. దీని కంతటికి మేల్కొని ఉండటానికి కారణం మద్దెల దరువు, విషాదం, సానుభూతి, కథగమనం అనేది అర్థమవుతుంది. ఈ విధంగా పైన పురస్కరించుకున్న విషయాలలో మద్దెల దరువును ఉపయోగిస్తారు. ఒకప్పుడు చెంచులు పెళ్ళిళ్ళలో కూడా మద్దెలదరువు ఉపయోగించేవారు ప్రస్తుతం ఆ వ్యవస్థ పోయింది తప్పెటలు మరియు రెంటుకు బ్యాన్‌సెట్‌ను మాట్లాడుకొని పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు.

## మద్దెల తయారీ విధానం :

పెద్ద ఏగ చెట్టును గొడ్డలితో నరికి తెచ్చి దానిని మీటరు పరిణామంలో నరికి పైభాగాన్ని అలాగే ఉంచి మధ్యభాగాన్ని యంత్రం సహాయంతో తొలచి వేస్తారు. ఇప్పుడు ఆ కర్ర బోలుగా తయారవుతుంది. దానిని కుండ అంటారు. ఇది మధ్యలో ఖాళీ ప్రదేశము ఉండటం వలన ఇది కొంత నీళ్ళ కుండ మాదిరిగా కనపడటం చేత దీనిని కుండ అనే నామకరణం చేశారని చెంచులు చెబుతారు. ఆవు చనిపోయిన తోలును మరియు మేక చనిపోయిన తోలును ఉప్పుతో శుభ్రపరచి ఎండలో ఆరపెట్టి వాటిని మద్దెల కుండకు సరిపోయే విధముగా వృత్తాకారంలో కత్తిరిస్తారు. వాటికి వృత్తాకారంలో ఉన్న చెక్క బిళ్ళలకు ఆవు వారు ఆవు తోలుతో తయారుచేసిన తాడు మాదిరిగా కత్తిరించి వారును తయారుచేస్తారు. ఈ వారుతో చెక్కబిళ్ళల రెండింటికి తోళ్ళు బిగిస్తారు. ఎడమవైపు కలిగిన ముఖానికి ఆవుతోలును బిగిస్తారు. కుడివైపున ఉన్న మద్దెల ముఖానికి ఆవుతోలును బిగిస్తారు. కుడివైపున ఉన్న మద్దెల ముఖానికి ఆవుతోలును బిగిస్తారు. ఈ విధంగా బిగించిన మద్దెల రెండు ముఖాలకు వారుతో (వి) ఆకారంలో, ఆవుతోలుకు మరియు మేకతోలుకు సంబంధము వారు (తాడు) ద్వారా కలిపి గట్టిగా రెండు వైపుల బిగిస్తారు. ఈ విధముగా మద్దెలను చెంచులు తయారుచేస్తారు. ఒకవేళ మద్దెలను తయారుచేయలేని పక్షమున చెంచు భక్త బృందమువారు అందరు కలిసి ఎంతో కొంత డబ్బును కూడబెట్టుకొని పట్టణానికి వెళ్ళి మద్దెలను తయారుచేసే షాపు (దుకాణం)లో కొని తెచ్చుకొని వారును (తాడు) సరిచేసుకొని సరిగా మ్రోగుతుందా లేదా అనేది చూసుకుంటారు.

ఢమరుకం రెండు రకాలుగా కనిపిస్తుంది (1) ఒకటి మైనస్ (-) పైపు గొట్టం మాదిరిగా, (2) (×) ఎక్స్ ఆకారంలో కనిపిస్తుంది.

## 4.9 చెంచుల నృత్యాలు

నలమల్ల ప్రాంతంలోని చెంచులు తమ ఇష్టదైవమైన శివయ్యను సమస్కరించి నృత్యం ప్రారంభిస్తారు. నలమల్ల అడవి ప్రాంతములోని చెంచులు తమదైన శైలిలో నృత్యం చేస్తారు. నృత్యాలతో సంతోషంగా గడుపుతారు. నృత్యంలో జాతి అంతా పాల్గొంటుంది. ఆ భాగస్వామ్యం జాతి పటిష్టతకు ఎంతో ముఖ్యం. చెంచుల నృత్యంలో సారళ్యత ఉంటుంది. స్త్రీ, పురుషులిరువురు కలిసి నృత్యం చేస్తారు.

వీరి యొక్క నృత్యాలు, జననము, వివాహము వంటి వేడుకలు, పండుగ సమయాల్లో నృత్యం ఉండి తీరాలి.

చెంచుల నృత్యాల్లో అత్యంత ప్రధానమైనది సామూహిక (సాముదాయిక) నృత్యాలు. అతి సాధారణంగా వేసే అడుగులు కూడా అందరు కలిసి చేసేటప్పుడు అందంగా ఉంటాయి. చెంచుల నృత్యాల్లో మనకు స్పష్టంగా తారసపడేవి వలయాకార, అర్ధవలయాకార, సరళరేఖలో ఉండే నృత్యాలు 'ఎస్' ఆకారంలో ఏర్పడే విధానం. సమాంత రేఖలు, ఒక మూల నుండి ఇంకో మూల దాకా వ్యాపించిన నృత్యాలు 'యు', 'వి' ఆకారాల్లో ఉన్న నృత్యాలు ఇవన్నీ కూడ వలయాకారంతో ప్రారంభమై ఇతర రూపాలు ఏర్పడతాయి. నృత్యం చేసేవారికి సహజసిద్ధమైన దృక్పదం, ఇష్టాన్ని బట్టి ఈ రూపాలు ఉంటాయి. విద్యార్థి దశలో ఉన్న చెంచులు సినిమా గేయాలకు గుంపులుగాను, మరియు ఒక్కరే నృత్యం చేస్తారు, మద్యం సేవించినప్పుడు గుంపులుగా విచ్చలవిడిగా కూడా సినిగేయాలకు తప్పెట, డప్పు శబ్దాలకు సహితం నృత్యంలో మునిగిపోతారు. అడవి జంతువుల వేషధారణలో అడవి జంతువు ప్రవర్తించిన విధంగా నటన చేస్తూ ఒకే వ్యక్తి లేదా ఇరువురు కలిసి కూడా నృత్యం చేస్తారు.

1) వలయాకారంలో అందరు వరుసగా నిల్చుంటారు. తప్పెట లేదా డప్పు శబ్దం ప్రారంభం కాగానే నృత్యం ప్రారంభం అవుతుంది. డప్పు శబ్దాన్ని అనుసరిస్తూ నృత్యభంగిమలు మారుస్తారు. ఈ నృత్యాలలో పాటలు ఏమి ఉండవు. కేవలం డప్పు శబ్దం మాత్రమే ఉంటుంది.

వలయాకారంలో డప్పు శబ్దానికి ఎడమకాలు ముందుకు వేసి ఎడమచేతిని ఎదకు తగిలిస్తూ వంకరగా వంగుతూ లేస్తూ నృత్యం చేస్తారు. అదే ప్రకారంగా కుడికాలు ముందుకు వేసి కుడిచేతిని ఎదకు తగిలిస్తూ వంకరగా వంగుతూ లేస్తూ నృత్యం చేస్తారు.

2) వలయాకారంలో అందరు వరుసగా నిల్చుంటారు. డప్పు లేదా తప్పెట శబ్దానికి స్త్రీలు లేదా పురుషులు కుడికాలు ముందుకు వేస్తు శరీరాన్ని కుడి నుండి ఎడమకు తిప్పుతూ రెండు చేతులను పైకి చేస్తూ నృత్యం చేస్తారు.

3) చెంచు స్త్రీలు అందరు ఒకే రకమైన చీరలను ధరించి వృత్తాకారంలో నిల్చుని డప్పు శబ్దానికి ఎడమకాలును ముందుకుచేసి నడుమును క్రిందికి వంపి 'యు' ఆకారం లేదా 'వి' ఆకారంగా కనిపించే విధంగా ఎడమ, కుడిచేతులతో చప్పట్లు చరుస్తూ అందరుపైకి లేస్తూ తిరిగి కుడికాలును ముందుకు వంచి వంగి చప్పట్లు చరుస్తూ లేస్తారు.

4) పండుగలప్పుడు స్త్రీలు పెద్ద వలయాకారంగా ఏర్పడుతారు. శరీరం లోపలివైపుకు తిప్పి ఉంటుంది. వాళ్ళ ఏతుల్లో తంగేడి పూతకాని, గలగల శబ్దంచేసి గజ్జెలు కాని ఉంటాయి. ఒక్కసారిగా అందరు వంగి చేతిలో ఉన్న గజ్జెలను లేదా తంగేడుపూతను భూమి కేంద్ర స్థానానికి వేసి లేస్తారు. తిరిగి కొంత కుడి పక్కకు అందరు జరిగి వంగి భూమిపై వేసిన గజ్జెలను లేదా తంగేడు పూతను తమ కుడి, ఎడమచేతుల్లోకి తీసుకొని అదే ప్రకారంగా పునఃరాగమనం చేస్తూ వృత్తాకారంగా తిరుగుతూ నృత్యం చేస్తారు.

5) చెంచు మహిళలు ఎడమకాలు ఒక అడుగు ముందుకు వేస్తూ నడుమును ఒక వైపు వంపి ఎడమచేయిని తల నుదురుకు తగిలిస్తూ, కుడికాలును రెండు అడుగులు పక్కకు, కదిలిస్తూ వృత్తాకారంలో నృత్యం చేస్తూ వుంటే, వారి మధ్యలో అంటులు (బాణాలు), విల్లు పట్టుకున్న చెంచు వ్యక్తి పైకి రెండు చేతులు ఎత్తి ఏదో జంతువును వేటాడుతున్నట్లుగా నటన చేస్తూ ఒక మారు ఎడమకాలును ఒక మారు కుడికాలును పైకి ఎత్తుతూ నృత్యం చేస్తూ ఉంటే చూపరులకు వారి యొక్క నృత్యం ఎంతో అద్భుతంగా కనిపిస్తుంది.

6) చెంచు మహిళలు సరళరేఖ ఆకారంలో నిలబడి ఒకరి భుజంపై ఒకరు చేతులు వేసుకొని డప్పు శబ్దానికి ఎడమకాలు ముందుకు వేస్తూ కుడికాలు మడతపైకి ముడుస్తూ వంగిలేస్తూ కుడివైపుకు జరుగుతూ నృత్యం చేస్తారు.

7) చెంచు యువకులు పులివేషాలు వేసుకొని ఇతర జంతువుల మాదిరిగా వేషాలు వేసుకొని నటన చేస్తూ అడుగులో అడుగులు వేస్తూ తప్పెట దరువులో లేదా డప్పు శబ్దానికి నృత్యం చేస్తారు.

8) చెంచులు పండుగలప్పుడు మద్యం (సారాయి) సేవించి డప్పు శబ్దంలో ఆడ, మగ ఇరువురు శరీరము పటుత్వము కోల్పోయి, ఊగుతూ విచ్చలవిడిగా నృత్యం చేస్తారు. వీరు టేప్‌రికార్డర్, మరియు సెల్‌ఫోన్‌లలో సినిమా పాటలు పెట్టుకొని నృత్యం చేస్తారు. వీరి చేతిలో వినోద పరికరాలు నాలుగురోజుల ముచ్చటగా మిగులుతుంది.

## 4.10 చెంచుల పాటలు - రకాలు

మనస్సుకు, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపేదే పాట, ఈ పాట వారికి జరిగిన వివిధ సంఘటనల నుండి పాట పుట్టిందని చెబుతారు. చెంచులు పాటలను చాలా తక్కువమంది పాడతారు. వీరిలో అక్షరజ్ఞానం ఉన్నవారు పాడతారు. మరికొందరు జానపదబాణీలో పాటలు పాడతారు.

బతుకమ్మ పాటలు, కోలాటపాటలు, గుంపుగా పదిమంది కూడి డప్పుల దరువులో కేరింత కొడుతూ నృత్యం చేస్తూ పాటలు పాడతారు. వీరు పులివేషములో (మోనో నటన) మౌన నటన కళను కూడా ప్రదర్శిస్తారు.

వీరు పాటలను చాలా మక్కువగా వింటారు. వీరికి ప్రధాన వస్తువు, రేడియో, రేడియోలో వచ్చేటటువంటి పాటలను వింటారు. ఆ పాటలకు తగ్గట్టు నృత్యం చేస్తారు. సినిమా పాటలు వీరిని ఆకర్షిస్తాయి. వీరికి సినిమాపాటలు అంటే చాలా ఇష్టముగా వింటారు, నృత్యం చేస్తారు. వీరి నృత్యం చూసేటటువంటి వారిని అబ్బురపరుస్తుంది. ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

ఇప్పపూల సారాయి తాగిన మైకంలో కూడా ఎచటనైనా ఉత్సవాలు, పెళ్ళిళ్ళ పాటలు వింటే నృత్యం చేస్తారు. పాటలు పాడతారు. పాటలలో, ఆటలలో స్త్రీ, పురుషులు ఇద్దరు పాల్గొంటారు.

పాట దేవుడు ఇచ్చిన వరం, కమ్మని గొంతులో నుంచి జాలువారే జలపాతం, కొందరికే సుసాధ్యం, అందరికీ ఆమోదం పాట, ఎండిన వృక్షం చిగురింపచేసేది, నిర్జీవమైన రాయిని సజీవం చేసేది, ప్రకృతిని పరవశింపజేసేది, మనిషి గమనానికి గమకం నేర్పేది, రాయలసీమలో జానపదం నేర్పింది, ఆంధ్రలో ఆంధ్రమ్ము నేర్పింది, తెలంగాణములో విప్లవగానమై మెరిసింది. ఒక్క పాట ఒక్కటే పాట పదనిసలతో ప్రపంచాన్నే ఏలుతున్నది.

## జానపద గేయం

జమ్ములో జమ్మల మడుగు జుమ్ములు

జాము రాతిరికాడ నీవు వస్తనంటివి జమ్ములు

జాజిపూలు నువ్వే తెమ్మంటివి జమ్ములు

జాముతిరి గడిచిపొయే జాజిపూలు వాడిపోయే

నాకు దిగులు పుట్టిపోయే ॥ జమ్ములో జమ్మల ॥

చెఱుకు తోటకాడికి రమ్మంటివి జమ్ములు

చెండు మల్లెపూలు తెమ్మంటివి జమ్ములు

చెఱుకు తోట సర్రుమంటె వినీ వినీ చెవుడు పట్టి పోయెనే ॥ జమ్ములో జమ్మల ॥

మల్లెపూల పందిరిలో మంచమేయమంటివి

పట్టెమంచముపైన నాకు పడకనిస్తనంటివి

ఎదురుచూసి ఎదురుచూసి నేను ఎకలక్స్ మందు తాగినాను ॥ జమ్ములో జమ్మల ॥

నా వాళ్ళు నా బంధువులు మంచానికి సన్ను బిర్రుగ

కట్టి కాటిలోకి తీసుకెల్లి గోయివాళ్ళు తీసినారు

గోతిలోన వేసినారు, పూర్చి వాళ్ళు వెళ్ళినారు ॥ జమ్ములో జమ్మల ॥

గోతిలోనె ఉన్నగాని కోరిక నాకు పోలేదు

పిశాచినై నీ చుట్టు నేను తిరుగుతున్నాను

పీడిచ్చి పీడిచ్చి నిన్ను తీసుకెల్లుతాను ॥ జమ్ములో జమ్మల ॥

---

1) పాడినవారు : చెంచు సంగమెని. నర్సింహ్మ 46 సం॥, అహోబిలం, ఆళ్ళగడ్డ (మం), కర్నూలుజిల్లా, 28-02-201

**సందర్భం :**

జమ్ములు అనే చెంచు తన మరదలికి అచ్చటికి, ఇచ్చటికి వస్తానని నమ్మపలికి మాట తప్పిన సందర్భంలోనిది ఈ గేయం.

**వివరణ :**

బావ కోసం మరదలు పడే ఆవేదన ఈ గేయంలో కనిపిస్తుంది. తన బావ అయిన జమ్ములు జామురాతిరికాడ వస్తానని తలలో జాజిపూలు ధరించి చక్కగా ముస్తాబై ఉండమని చెప్పి వెళ్ళాడు. జాజిపూలు వాడిపోయాయి. నీవు రాక నాకు దిగులు పుట్టె, ఓ బావా ! చెఱుకు తోటకు రమ్మంటివి, చెండు మల్లెలు తెమ్మంటివి, చెఱుకు తోట సర్రుమని శబ్దం వస్తే నీవే వచ్చావని భ్రమపడితిని. మల్లెపూల పందిరిలో మంచమేయమంటివి, పట్టెమంచం మీద నాకు పడకనిస్తానని రాకపోతివి, నేను కనులు కాయలు కాసేల ఎదురుచూసి, ఎదురుచూసి పంటచేలకు వేసే ఎకలక్స్ మందు త్రాగి మరణిస్తిని. నా బంధువులు, నా వాళ్ళు మంచానికి కట్టి స్మశానానికి తీసుకెల్లి గోయితీసి గోతిలో పూర్చారు. గోతిలో నేను ఉన్నగాని నా కోరిక తీరనందుకు, పిశాచినై నేను నీ చుట్టు తిరిగి నిన్ను పీడిచ్చి పీడిచ్చి స్మశానానికి నిన్ను కూడా తీసుకవెళ్తాను అని తన బావ జమ్ములు గురించి మరదలు తన మనోవేదనను వివరించింది.

మాట ఇచ్చి మోసం చేసిన తన బావను చివరకు చనిపోయి పిశాచమై పీడిచ్చి, పీడిచ్చి తన మీద పగతీర్చుకుంటుంది. కావునా ! ఇతరులు ఎవరి మరదళ్ళనైన మాట ఇచ్చి, మోసం చేయకూడదు అనే భావన మనకు కలుగుతుంది.

ఈ గేయం చెంచు స్త్రీలు పాడుకునే పాటలలో ఒకటిగా చెప్పవచ్చును.

### రావే ఓ చందమామ

చుక్కా పొద్దు లేచిపోదాం - 2

చక్కాని అడవిలో తిరిగివద్దాం - 2

రావే ఓ చందమామ - 2

రావే చందమామ - 2

కొండాకోన తిప్పుకొస్తా - 2

# సెంచు సెల్లల్లార రారండోయ్

సెంచు సెల్లల్లార రారండోయ్
పంట సేల్లు గోయ రారండోయ్
పంట సేల్లు గోసి కుప్పలూ బెట్టి
గొడ్లతో తొక్కిచ్చి మనము తిందమ్మ ॥ సెంచు సెల్లల్లార ॥

సెంచు సెల్లల్లార రారండోయ్
జొన్న సేల్లు గోయ రారండోయ్
జొన్న సేల్లు గోసి రొట్టెలూ చేసి
మనము తిందము రారండోయ్ ॥ సెంచు సెల్లల్లార ॥

సెంచు సెల్లల్లార రారండోయ్
తైద సేల్లు (రాగులు) గోయ రారండోయ్
తైదలూ గోసి అంబలీగాసి
కాసింతైన మనం జుర్రుదము ॥ సెంచు సెల్లల్లార ॥

సెంచు సెల్లల్లార రారండోయ్
వేరుసెనగ గోయ రారండోయ్
వేరుసెనగ గోసి గానుగలోవేసి
తైలమూతీసి మనము తిందము ॥ సెంచు సెల్లల్లార ॥

సెంచు సెల్లల్లార రారండోయ్

పంట సేల్లు గోయ రారండోయ్
కంది సేల్లు గోయ రారండోయ్
కంది సేల్లు గోసి కమ్మంగ మనము తిందము ॥ సెంచు సెల్లల్లార ॥

సెంచు సెల్లల్లార రారండోయ్
మక్కజొన్న గోయ రారండోయ్
మక్కజొన్న గోసి గోసిలో వేసి
కుప్పగా జేసి ఎండకూ వార్చి
రేటుకూ కూర్చి సల్లంగ మనము ఉందాము
సక్కంగ మనము బతుకుదాము ॥ సెంచు సెల్లల్లార ॥ [1]

**సందర్భం :**

చెంచులు తమ పొలాలలోని పంటను కోయడానికి ఇరుగు పొరుగు చెల్లెళ్ళను పిలిచే సందర్భంలో పాడిన గేయం ఇది.

**వివరణ :**

చెంచు చెల్లెల్లార రారండోయ్, పంట చేల్లు కోయడానికి రారండి, పంట చేలు కోసి గొడ్లతో తొక్కించి పంట శుద్ధిచేసి మనము తిందాము. జొన్న పండించి జొన్నలను మరపట్టి పిండిచేసి రొట్టెగా చేసుకొని భుజిద్దాము. అలాగే తైదలు (రాగులు) కోసి అంబలిగా కాసుకొని మనము త్రాగుదము, వేరుశనగ కోసి గానుగలో వేసి నూనెతీసి వాడుకుందాము. కంది చేల్లు కోసి కందిపప్పుచేసి కమ్మంగ మనము తిందాము. చెంచు చెల్లెల్లార రారండి పంట చేల్లు కోయ రారండి. మక్కజొన్న చేసి గోసి విత్తనాలు తీసి ఎండకు ఎండనిచ్చి ఎక్కువ ధరకు అమ్ముకొని చల్లగా మనము బ్రతుకుదాము, సక్కంగ మనము బ్రతుకుదాము.

### చెట్టు గొట్టరా చెంచన్నా

చెట్టు గొట్టరా చెంచన్నా
భూమి దున్నరా రైతన్నా
సాగుచేయరా సాయన్నా
సేద్యం చెయ్యరా చెంచన్నా ॥ చెట్టు గొట్టరా చెంచన్నా ॥

---

1) పాడినవారు : చెంచు నిమ్మల శ్రీనివాసులు, 39 సం॥లు, గ్రామసర్పంచ్ మన్ననూర్, అమ్రాబాద్ మండలం.

సెమట బొట్టు నీకు తప్పదురా
రైతే రాజుర రంగన్నా
పోడు భూములను పగల దీయిరా
చక్కని దున్నతో దున్ని సూడరా
పంట పొలాలే ఫలమవునురా ॥ చెట్టు గొట్టరా చెంచన్నా ॥

ఆది దేవుడు తోడు గుండురా
ఆది శంకరుడు నీ కులదైవమురా
భ్రమరాంబ నీ ఆడపడచురా
నరసింహ్మస్వామి నీ చుట్టమురా
చెంచులక్ష్మి నీ ఇలవేల్పునురా
ఇందరు నీ తోడు ఉండగా
జంకు బయము ఇక ఉండవురా ॥ చెట్టు గొట్టరా చెంచన్నా ॥

కల్లాకపటము ఎరుగమురా
కల్లబొల్లి మాటలు తెలియవురా
మనసు, మమత స్వచ్ఛమురా
పంటలు బాగా పండునురా
ధైర్యమే నీ ఊపిరి రా
సేద్యము చేయర చెంచన్నా
ఫలాలు నీకు ఫలించునురా ॥ చెట్టు గొట్టరా చెంచన్నా ॥

**సందర్భం :**

చెంచులు పోడు వ్యవసాయం చేసే ముందు పొలములో చెట్లుకొట్టి సేద్యము చేసే క్రమములో ఈ గేయము పాడటం జరిగింది.

---

1) పాడినవారు : మెడమోని మహేష్ 30 సం॥లు, (కానిస్టేబుల్) పోలీస్, మన్ననూర్ గ్రామం, అమ్రాబాద్ మండలం

## వివరణ :

చెంచన్నా భూమి దున్ని సాగుచేసి వ్యవసాయం చేయి, నీకు కష్టము తప్పదు. చెమటోడ్చ వలెను. రైతేరాజు రంగన్నా.. అది మరవకు, పోడు భూములను పగల దున్ను. చక్కని దున్నపోతుతో దున్ని చూడు. పంటపొలాలే పండి ఫలాలు లభించును. పంట పండటానికి ఆ ఆదిదేవుడు, ఆదిశంకరుడు నీకు అండగా ఉన్నాడు, భ్రమరాంబాదేవి నీ ఇంటి ఆడపడుచు, నరసింహస్వామి నీ చుట్టము, చెంచులక్ష్మి నీ ఇలవేల్పు. ఇంతమంది నీకు అండగా ఉన్నారు. నీవు అధైర్యపడకు. చెట్టుకొట్టి భూమిదున్ని వ్యవసాయం చేయి. కల్లాకపటము లేనివారు కల్లబొల్లి మాటలు తెలియవు. నీ మనసు, మమత స్వచ్ఛము. ధైర్యము నీ ఊపిరి కావునా, నీకు పంటలు బాగా పండును, ఫలాలు నీకు అందును.

## ముగింపు :

చెంచులవారి గేయ సాహిత్యం చాలా గొప్పది. తెలంగాణ ప్రాంతంలోని చెంచులవారికి గేయ సాహిత్యంలో అంతగా ప్రవేశం లేదు. రాయలసీమ, ఆంధ్రాప్రాంతాలలో నివసించే వారికి గేయ సాహిత్యంలో ప్రవేశం ఉంది. వీరు గేయ సాహిత్యంలో నిష్ణాతులు. జనపదులది జానపద సాహిత్యమైతే చెంచులది చరాచర సృష్టి మెచ్చుకునే విధముగా ఉండే పద సాహిత్యం. వీరి యొక్క సాహిత్యంలో ఎంతో నిగూఢ అర్థాన్ని కలిగించే జాలువారిన జలపాతం లాంటి పదాల అల్లిక కనిపిస్తుంది. వీరు పెద్దగా చదువుకోకపోవచ్చును, కాని జీవిత పాఠాలనే నెమరువేసుకున్న సాహితీమూర్తులు.

చెంచులకు గేయం అంటే ఇష్టం. నృత్యం అంటే ప్రాణం. బాల్యం మొదలుకొని వృద్ధాప్యం వరకు అన్నీ వయసులవారు, దైవ ఉత్సవాలలోను, పండుగలలోను, అన్నీ సందర్భాలలో ముఖ్యంగా పోడు వ్యవసాయిక సంబంధమైన పనులను నిర్వర్తించే సమయాలలో చెంచులు పాడుకునే పాటలు ఒక ప్రత్యేకతను సంతరించుకుంటాయి. మామా, కోడళ్ళ సరసపు మాటలు జానపదపాటలుగాను, ప్రకృతి అందము పరవసించే పాటలు, స్త్రీల పాటలు, పిల్లల పాటలు, దేశభక్తి, దైవభక్తి పాటలు వీరు చాలా చక్కగా పాడతారు. పురుషుల డప్పుల దరువుకు స్త్రీలు చేసే నృత్యం నాటికీ, నేటికీ ఎవరినైనా ఆకట్టుకోవలసిందే. వీరు ముఖ్యంగా వనదేవతలకు నైవేద్యం పెట్టే సందర్భంలో చాలా చక్కగా అద్భుతంగా నృత్యం చేస్తారు.

.............